# చైతన్య వారధి

RNI.No.APTEL \ 2006 \18521

తెలుగు దిన పత్రిక


website:www.cvdaily.in

CHAITANYA VARADHI TELUGU DAILY

Simultaneously Published from Visakhapatnam, Vizianagaram, Ananthapur and Guntur

VISAKHAPATNAM | సంపుటి: 19 | సంచిక: 166 | శుక్రవారం | 12-12-2025 | ఎడిటర్ : బి.గోపీనాథరావు | పేజీలు : 8 | వెల : 1.00






# ఐటీ హబ్‌గా విశాఖ

## నేటి నుండే కాగ్నిజెంట్ కార్యకలాపాలు ప్రారంభం




#ChooseSpeedChooseAP

ఈ సంస్థల ద్వారా
రూ.3,740.31 కోట్ల పెట్టుబడులు
41,967 ఉద్యోగాలు

గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
**శ్రీ నారా చంద్రబాబు నాయుడు**
గౌ॥ ఐటీ, ఎలక్ట్రానిక్స్ & విద్యాశాఖల మంత్రి
**శ్రీ నారా లోకేష్ గార్లచే**

విశాఖలో నేడు కాగ్నిజెంట్ కార్యాలయానికి ప్రారంభోత్సవం
మరియు 9 ఐటీ, ఐటీ ఆధారిత సర్వీస్ సంస్థల
నూతన కార్యాలయ భవనాలకు శంకుస్థాపన

తేదీ : డిసెంబర్ 12, 2025 సమయం : ఉదయం 9:00 గంటలకు
స్థలం : ఐటీ జోన్, మధురవాడ

cognizant | SATTVA | motherson | FLUENTGRID | ACN | Nonrel | Tech Tammina | imaginnovate | QUARKS



రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం

## సంపాదకీయం

# స్వరూపం మారిపోతుందని పర్యావరణవేత్తలు ఆందోళన

ఆరావళి పర్వతాల్లో మైనింగ్ అంశం జాతీయ స్థాయిలో దుమారం రేపుతోంది. గనుల తవ్వకాలు ఆపకపోతే దేశ రాజధాని ఢిల్లీకి ముప్పు తప్పదని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. దీన్ని తోసిపుచ్చుతున్న కేంద్రం- పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామంటోంది. ఆరావళి గ్రీన్‌వాల్ ప్రాజెక్టును ప్రారంభించిన సంగతిని గుర్తుచేస్తోంది. దేశంలోనే అతిపురాతన పర్వతశ్రేణి ఆరావళి. దాదాపు 250 కోట్ల సంవత్సరాలకు మునుపే... అంటే ప్రొటెరోజోయిక్ యుగంలో అవి ఏర్పడినట్లు చరిత్ర చెబుతోంది. ప్రపంచంలోని పురాతన మడత పర్వత వ్యవస్థల్లో ఒకటిగా ఆరావళిని పరిగణిస్తారు. ఢిల్లీ చెంత మొదలై నైరుతి దిశగా దక్షిణ హరియాణా, రాజస్థాన్ మీదుగా గుజరాత్ వరకు దాదాపు 700 కి.మీ. మేర ఈ పర్వతాలు విస్తరించి ఉన్నాయి. ఇవి అనేక నదులు, వృక్షాలు, వన్యప్రాణులకు నెలవులు. పర్వతశ్రేణి వెంట పదుల సంఖ్యలో జీవవైవిధ్య పార్కులు, అభయారణ్యాలు ఉన్నాయి. థార్ నుంచి గంగా మైదానాల వరకు ఎడారులు విస్తరించకుండా ఆరావళి పర్వతాలే అడ్డుకుంటున్నాయి. వర్షాకాలంలో నీటిప్రవాహాన్ని అదుపు చేస్తున్నాయి. భూగర్భ జలాలను రీఛార్జ్ చేస్తున్నాయి. ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతంలో గాలి కాలుష్యం ఇంకా విషమించకుండా నిలువరిస్తున్నాయి. దేశానికి అత్యంత కీలకమైన ఆరావళి పర్వత శ్రేణిలో విలువైన ఖనిజాలెన్నో లభ్యమవుతాయి. అందుకే అనుమతులతో కొందరు, అక్రమంగా మరికొందరు అడ్డగోలుగా మైనింగ్ చేస్తున్నారు. కొన్ని దశాబ్దాలుగా సాగుతున్న విచ్చలవిడి తవ్వకాలతో కొండలు కరిగిపోతున్నాయి. దాంతో పర్యావరణం అదుపు తప్పుతోంది. చలిగాలులు ముందుగానే దేశంలోకి ప్రవేశిస్తున్నాయి. ఇవన్నీ చాలాకాలం నుంచీ జరుగుతున్నప్పటికీ ఇప్పుడే ఎందుకు చర్చ సాగుతోందంటే... ఆరావళి పర్వతాలకు కేంద్ర ప్రభుత్వం కొత్త నిర్వచనం ఇవ్వడమే వివాదానికి కారణమైంది. 100 మీటర్లు... అంటే 328 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్నవి మాత్రమే పర్వతాలని సర్కారు నిర్వచించింది. అంతకంటే తక్కువ ఎత్తుంటే పర్వతాలుగా పరిగణించలేమని స్పష్టంచేసింది. ఇదే ఇప్పుడు అగ్గి రాజేసింది. ప్రభుత్వ నిర్ణయంపై పర్యావరణవేత్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశానికి ప్రాణావసరమైన పర్వతశ్రేణిని కాపాడాల్సిన ప్రభుత్వమే ఆ బాధ్యతను పక్కనపెట్టి మైనింగ్‌కు ఎలా దారి చూపుతారని ప్రశ్నిస్తున్నారు. ఆరావళి ప్రస్తుత పరిస్థితిపై 'పీపుల్ ఫర్ ఆరావళీస్' సంస్థ సవివర సమాచారం వెలుగులోకి తెచ్చింది. అక్రమ తవ్వకాలు, అభివృద్ధి పేరిట సాగుతున్న కట్టడాలతో... హరియాణా, రాజస్థాన్‌లోని చార్ఖీ దాద్రి, భీవానీ జిల్లాల్లో ఆరావళి పర్వతాలు ధ్వంసమయ్యాయి. జీవవైవిధ్యం నాశనమైంది. పరిస్థితి మరింత దిగజారితే ఉత్తర భారతంలో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. ఆరావళిలో గనుల తవ్వకాలను సుప్రీంకోర్టు గతంలో నిషేధించినా, అక్రమ కార్యకలాపాలు మాత్రం ఆగలేదు. ఇప్పుడు పర్వతాలకు కొత్త నిర్వచనం ఇవ్వడంతో ఆరావళిలోని 90 శాతం ప్రాంతాలకు మైనింగ్ ముప్పు పొంచి ఉంది. అదే జరిగితే, ఢిల్లీ వరకు థార్ ఎడారి విస్తరించే ప్రమాదముంది. భూగర్భజలాలు అడుగంటుతాయి. గాలి నాణ్యత మరింత దెబ్బతింటుంది. అనారోగ్య సమస్యలు పెరిగిపోతాయని 'పీపుల్ ఫర్ ఆరావళీస్' హెచ్చరిస్తోంది. అయితే, 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తున్న కొండలను పర్వతాలుగా పరిగణించలేమని నవంబర్ 20న కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు నివేదించింది. దాన్ని న్యాయస్థానం ఆమోదించింది. ఆరావళి పర్వతశ్రేణుల స్వరూపాన్ని మార్చడానికి మాత్రం వీల్లేదని తేల్చిచెప్పింది. చుట్టూ మైనింగ్ జరుగుతుంటే... పర్వతాల స్వరూపం కచ్చితంగా మారిపోతుందని పర్యావరణవేత్తలు ఆందోళన వెలిబుచ్చుతున్నారు. 2024లో ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా పేర్కొన్న కీలకాంశాలను వారు ప్రస్తావిస్తున్నారు. ఆరావళిలో తక్కువ ఎత్తుండే పర్వతాలే థార్ ఎడారి నుంచి వచ్చే ధూళి, ఇసుకను అడ్డుకోవడంలో కీలకమైనవని ఎఫ్ఎస్ఐ స్పష్టం చేసిందని పర్యావరణవేత్తలు గుర్తుచేస్తున్నారు. ఆరావళిపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని కేంద్రం ఆక్షేపిస్తోంది. ఆ పర్వతశ్రేణిని కాపాడటానికి ఇప్పటికే చర్యలు చేపట్టామంటోంది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది జూన్ 5న 'ఆరావళి గ్రీన్‌వాల్ ప్రాజెక్టు'ను ప్రధాని మోదీ ప్రారంభించారు. కాలుష్యం, వాతావరణ మార్పులతో క్రమంగా అడవులు అంతరించిపోతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. అందుకే ఢిల్లీ నుంచి గుజరాత్ వరకు అడవులు పెంచడమే లక్ష్యంగా పునరుజ్జీవన పథకం చేపట్టినట్లు వెల్లడించారు. ఆరావళి చుట్టూ భయాందోళనలు ముసురుకుంటున్న నేపథ్యంలో వంద మీటర్ల కంటే ఎత్తున్నవే పర్వతాలనే నిర్ణయాన్ని కేంద్రం పునఃసమీక్షించాలి. పర్యావరణవేత్తలు, భూవిజ్ఞాన శాస్త్రవేత్తలతో కమిటీ వేసి, వంద మీటర్ల కంటే తక్కువ ఎత్తులోని 90శాతం ప్రాంతాల రక్షణకు చర్యలు చేపట్టాలి. డిజిటల్ మానిటరింగ్, ఏఐ టూల్స్ వినియోగం, మెషీన్ లెర్నింగ్‌ల ద్వారా అక్రమ మైనింగ్‌ను గుర్తించే వ్యవస్థ ఏర్పాటుచేయాలి. రాజస్థాన్, హరియాణా, గుజరాత్‌లలో మ్యాపింగ్ ప్రోటోకాల్స్ కఠినంగా అమలు చేయాలి. ఇది అక్రమ కార్యకలాపాలను తగ్గించి, రియల్-టైమ్ రక్షణను బలోపేతం చేస్తుంది. ఆరావళి గ్రీన్‌వాల్ వంటి ప్రాజెక్టులను విస్తరించాలి. అడవుల పునరుద్ధరణ, భూగర్భ జలాల రీఛార్జ్ ప్రాజెక్టులు చేపట్టాలి. స్థానికులతో సంయుక్త అటవీ నిర్వహణ కమిటీలు ఏర్పాటుచేసి... ప్రభుత్వం, ఎన్జీవోలు వారికి సహకరించాలి. పర్వతాల స్వరూపం కచ్చితంగా మారిపోతుందని పర్యావరణవేత్తలు ఆందోళన ఆరావళి పర్వతాల్లో మైనింగ్ అంశం జాతీయ స్థాయిలో దుమారం రేపుతోంది. గనుల తవ్వకాలు ఆపకపోతే దేశ రాజధాని ఢిల్లీకి ముప్పు తప్పదని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. దీన్ని తోసిపుచ్చుతున్న కేంద్రం- పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామంటోంది. ఆరావళి గ్రీన్‌వాల్ ప్రాజెక్టును ప్రారంభించిన సంగతిని గుర్తుచేస్తోంది.

# 16న సింహగిరిపై నెలగంట

### ఆయా పర్వదినాల్లో దర్శనాల వేళల్లో మార్పు, ఆర్జిత సేవలు నిలుపుదల



విశాఖపట్నం: సింహగిరిపై ఈనెల 16న నెలగంట ఉత్సవాన్ని విశేషంగా నిర్వహించనున్నట్టు దేవస్థానం ఇన్‌చార్జి ఈవో ఎన్.సుజాత తెలిపారు. ఆరోజు నుంచి నెలరోజులపాటు ధనుర్మాసం పూజలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈనెల 16 నుంచి జనవరి 19వరకు సుప్రభాత సేవ, ఉదయం ఆరాధన టికెట్లు, ఈనెల 30 నుంచి జనవరి 19 వరకు సహస్రనామార్చన టికెట్లు రద్దు చేసినట్టు తెలిపారు. ధనుర్మాస ఉత్సవాలు ఈనెల 16న ప్రారంభమవుతాయని, ఆరోజు మధ్యాహ్నం 1.01 గంటకు సింహగిరిపై రాజగోపురంలో నెలగంట మోగిస్తారు. శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి, గోదాదేవికి విశేష పూజలు, తిరువీధి నిర్వహిస్తారు. తొలి పాశుర విన్నప పారాయణాన్ని నిర్వహిస్తారు. నెలగంట సందర్భంగా ఆరోజు ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు స్వామివారి దర్శనాలు లభించవు. ఈనెల 20 నుంచి 29 తేదీ వరకు పగల్‌పత్తు ఉత్సవాలు నిర్వహిస్తారు. ప్రతీ రోజూ ఉదయం తిరువీధి ఉత్సవం(అయ్యవారి సేవ) నిర్వహిస్తారు. ఆ రోజుల్లో ఆర్జిత సేవలన్నీ రద్దు చేశారు. ఈనెల 30 నుంచి జనవరి 9వ తేదీ వరకు రాపత్తు ఉత్సవాలు నిర్వహిస్తారు. ప్రతీ రోజూ సాయంత్రం 5 గంటలకు స్వామికి ఒక్కోరోజు ఒక్కో అలంకారంలో తిరువీధి నిర్వహిస్తారు. ఆయా రోజుల్లో రాత్రి 7 గంటల తర్వాత దర్శనాలు లభించవు. జనవరి 11న ఆలయంలో కూడారై ఉత్సవం నిర్వహిస్తారు. ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు దర్శనాలు లభించవు. జనవరి 14న భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని సాయంత్రం 5 నుంచి 6.30 గంటల వరకు గోదా రంగనాథుల కల్యాణోత్సవం నిర్వహిస్తారు. ఆరోజు నిత్యకల్యాణం ఉదయం లేకపోవడంతో సాయంత్రం ఉభయదాతలకు అవకాశం కల్పిస్తారు.

# సిల్క్ ఎక్స్ పో వస్త్ర సంబరాలు



విశాఖపట్నం: వివాహాది వేడుకలకు కావల్సిన విశిష్ట, విభిన్న వస్త్రాల ప్రదర్శన నేషనల్ ఎక్స్ పో ఎగ్జిబిషన్ కమ్ సేల్ నగరానికి వచ్చింది. ఈ వస్త్ర ప్రదర్శన ఈ నెల 16వ తేదీ వరకు వాల్తేర్ మెయిన్‌రోడ్డులో ఉన్న హోటల్ గ్రీన్‌పార్క్‌లో ఉంటుంది. దేశంలోని వివిధ ప్రాంతాల సాంస్కృతిక బంధాలు, వివిధ రాష్ట్రాల మగ్గాల ఉత్పత్తులను ఒకే ప్లాట్‌ఫాంపైకి తీసుకొచ్చారు. ప్రదర్శనలో వేలాది రకాల పట్టు, కాటన్ డిజైన్ దుస్తులు, డిజైనర్ చీర, బ్లౌజ్‌లు, కుర్తాలు వంటివి 50 శాతం వరకు తగ్గింపుతో అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. మహారాష్ట్ర సొగసైన పైథానీ సిల్క్ చీరలు, కర్నాటక సిల్క్, సాఫ్ట్ సిల్క్, కాషిడా సిల్క్, మధ్యప్రదేశ్ ప్రసిద్ధి చందేరి, మహేశ్వరి సిల్క్, హ్యాండ్ పెయింట్, బలుచారి, జమ్దాని, తంగైల్, ఢకై మస్లిన్ సిల్క్, పశ్చిమ బెంగాల్ లినెన్ చీర కాంత వర్క్, స్టిచ్ చీరలు ఉన్నాయన్నారు. అలాగే నేత చీరలు, దుపట్లు, సల్వార్ మెటీరియల్, బిహార్ భాగల్పూర్ సిల్క్, గుజరాత్ సాంప్రదాయ బంధిని, కచ్ ఎంబ్రాయిడరీ, పటోలా, తమిళనాడు కంజీవర, జమ్మూ కాశ్మీర్ తాబి సిల్క్, ప్రింట్ చీరలు కూడా ప్రదర్శనలో కలవని పేర్కొన్నారు.

# క్షేత్రస్థాయిలో నేర్చుకోవడం ముఖ్యం

### - వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ డాక్టర్ ముకుందరావు



కశింకోట: వ్యవసాయ కళాశాల విద్యార్థులు పుస్తకాల్లో చదివి నేర్చుకున్న దానికంటే క్షేత్రస్థాయిలో నేర్చుకోవడం ముఖ్యమని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ డాక్టర్ సిహెచ్. ముకుందరావు తెలిపారు. ఆచార్య రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, నైరా వ్యవ సాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో మండలంలోని పల్లపు సోమవరం గ్రామంలో రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన నిర్వ హించారు. దీన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్షేత్రస్థాయిలో రైతుల ద్వారా వ్యవసాయ పంటల సాగు సంబంధిత అంశాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకోవాలన్నారు. ఇవి విద్యా భివృద్ధికి, భవిష్యత్‌లోను ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రస్తుతం సాగవుతున్న పంటల గురించి, లాభసాటి వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ దాడి ఉమా మహేశ్వరరావు, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ కె.వి. రమణ మూర్తి, డాక్టర్ ఎం. రవిబాబు సాగులో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతుల రైతులకు గురించి వివరించారు. పంటలపై వచ్చే చీడపీడల నివారణకు తీసుకోవలసిన చర్యలు వివరించారు. గ్రామాన్ని దత్తత తీసుకున్న కార్యక్రమాన్ని ప్రారంభించి రైతులకు విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకుంది. వ్యవసాయ అధికారి ఎం. స్వప్న తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అల్లిపురంలో రాపిడ్ రెస్పాండ్ టీమ్

### - స్క్రబ్ టైఫస్ లక్షణాలతో మృతి చెందిన వ్యక్తి గురించి వైద్య నిపుణుల బృందం ఆరా
### -గ్రామంలో ఫీవర్ సర్వే.. పారిశుధ్య పనులు



దేవరాపల్లి: దేవరాపల్లి శివారు అల్లిపురంలో స్క్రబ్ టైఫస్ లక్షణాలతో మృతి చెందిన వ్యక్తి నివాస ప్రాంతాన్ని కేజీహెచ్ నుంచి వచ్చిన ముగ్గురు సభ్యులతో కూడిన రాపిడ్ రెస్పాండ్ టీమ్ పరిశీలించింది. రామారావు, విజయ్, యోగితతో కూడిన వైద్య నిపుణుల బృందం మృతి చెందిన వ్యక్తి ఆరోగ్య పరిస్థితిపై మృతుడి కుటుంబ సభ్యులను ఆరా తీశారు. గత కొన్నేళ్లుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడని, అప్పటి నుంచి ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయిస్తున్నామని మృతుడి కుటుంబ సభ్యులు కేజీహెచ్ వైద్య బృందానికి తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధితోనే మరణించాడని, దీనిపై తమకు ఎటువంటి అనుమానం లేదని స్పష్టం చేశారు. దేవరాపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి ఇ.పూజ్యమేఘన నుంచి సైతం వైద్య నిపుణుల బృందం మృతికి సంబంధించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అల్లిపురంలో నివాసం ఉంటున్న 15 కుటుంబాలను వైద్య బృందం కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసి, ఫీవర్ సర్వే చేశారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి అనంత ఉమాదేవి పారిశుధ్య పనులను చేయించారు. కేజీహెచ్ వైద్య నిపుణుల బృందం వెంట స్థానిక పీహెచ్‌సీ సీహెచ్‌వో ఎం.ఆనంద్, హెల్త్ సూపర్‌వైజర్ కె.పుష్పరాజ్, ఏఎన్ఎం మేరీ, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రసాయనిక పరిశ్రమల్లో భద్రత ముఖ్యం




అనకాపల్లి: రసాయన, పెట్రో కెమికల్ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(విజయవాడ), డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్స్ అండ్ పెట్రోకెమికల్స్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని ఓ హోటల్‌లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఐఐపీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ శాలివాహన్, జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జె.శివశంకర్‌రెడ్డి, సిపెట్ డైరెక్టర్ సి.హెచ్.శేఖర్ జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు పారిశ్రామిక భద్రతా చర్యలు, నిబంధనలపై ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ ప్రమాదాలకు ఆస్కారమున్న విభాగంలోని 60 రసాయన పరిశ్రమల నుంచి 108 మంది భద్రతాధికారులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ప్రమాద అంచనా, నిర్వహణ, అత్యవసర ప్రణాళిక, ప్రతిస్పందన వ్యూహాలు, భద్రతా పద్ధతుల్లో అధునాతన సాంకేతికత వంటి అంశాలపై మొత్తం 11 సెషన్లు నిర్వహించనున్నారు. సిపెట్, ఐఐటీ, ఐఐపీఈ, ఎన్‌డీఆర్‌ఎఫ్(10వ బెటాలియన్)కు చెందిన నిపుణులు ఈ అంశాలపై సమగ్ర శిక్షణ అందించనున్నట్లు డైరెక్టర్ సి.హెచ్.శేఖర్ తెలిపారు.

# ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సన్నద్ధం

### - అంబేడ్కర్ గురుకులాల జిల్లా కన్వీనర్ మాణిక్యం




విజయనగరం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న పది, ఇంటర్ విద్యార్థులను పబ్లిక్ పరీక్షలకు ప్రణాళికా బద్ధంగా సిద్ధం చేయాలని గురుకులాల జిల్లా కన్వీనర్ ఎం.మాణిక్యం అన్నారు. ఈ మేరకు ఆమె మండల పరిధి ఉంగరాడమెట్టలో ఉన్న డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ బాలుర గురుకులంలో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల పరిధిలో ఉన్న ప్రిన్సిపాల్స్‌కు ఒక్కరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదోతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించడానికి విద్యార్థులకు ఇప్పటి నుంచే తగిన తర్ఫీదునివ్వాలని సూచించారు. గురుకులాల్లో ప్రతి తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రణాళికా బద్ధంగా పాఠ్యాంశాల బోధన చేయాలని హితవు పలికారు. పాత ప్రశ్నపత్రాలను ఎంపిక చేసుకుని తరచూ వస్తున్న ప్రశ్నలను గుర్తించి అటువంటి ప్రశ్నలకు వెనుకబడి ఉన్న విద్యార్థుల బోధనలో ప్రత్యేక అవగాహన కల్పించాలని కోరారు. రెండు జిల్లాల్లో బాలురు?5, బాలికలు?8 గురుకులాలున్నాయి. వాటిలో పదోతరగతిలో ఈ ఏడాది 911 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 639 మంది, ద్వితీయ సంవత్సరంలో 653 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆమె వెల్లడించారు. అనంతరం డార్మిటరీ, వంటగది, తరగతి గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.రఘురామనాయుడు, వైస్‌ప్రిన్సిపాల్ డి.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 25వ బ్యాచ్ ఆర్టీసీ డ్రైవర్స్ శిక్షణ ప్రారంభం



విజయనగరం: ఆర్టీసీలో డ్రైవింగ్ శిక్షణ క్వాలిటీతో కూడినదని అభ్యర్థులు క్రమశిక్షణతో నేర్చుకోవాలని జిల్లా ప్రజా రవాణా అధికారిణి జి.వరలక్ష్మి అన్నారు. స్థానిక ఏపీఎస్‌ఆర్టీసీ డ్రైవర్స్ ట్రైనింగ్ కళాశాలలో 25వ బ్యాచ్ శిక్షణ తరగతులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏపీఎస్‌ఆర్‌టీసీ డ్రైవర్స్ ట్రైనింగ్ కళాశాల రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన సంస్థ అని శిక్షణ పొందిన వందలాది మంది అభ్యర్థులు వివిధ డిపోల్లో ఉద్యోగాలు సాధించి స్థిరపడ్డారని గుర్తు చేశారు. ప్రస్తుత 25వ బ్యాచ్ అభ్యర్థులు కూడా క్రమశిక్షణ, మెలకువలు, సాంకేతిక నైపుణ్యాలు సమపాళ్లలో నేర్చుకుని ఉత్తమ డ్రైవర్లుగా పేరు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ బ్యాచ్‌లో చేరిన మహిళా అభ్యర్థిని ఎన్.గీతను అభినందించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ జె.శ్రీనివాసరావు, శిక్షకులు డీఎన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏ.పీ హైకోర్టులో కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా కోటయ్య మల్లికార్జునమూర్తి నియామకం



అమరావతి, చైతన్యవారధి: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నందు కేంద్ర ప్రభుత్వం తరఫున వాదనలను వినిపించేందుకు మైదుకూరు కు చెందిన కోటయ్య మల్లికార్జున మూర్తిని నియమిస్తూ కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఈ పదవిలో మల్లికార్జునమూర్తి మూడు సంవత్సరముల పాటు కొనసాగుతారు. ఈ సందర్భంగా మల్లికార్జున మూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం న్యాయవాదిగా ఏపీ హైకోర్టు నందు తనను నియమించినందుకు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జునరామ్ మేఘువాల్, రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, బి.జె.పి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ లకు, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు హైకోర్టు నందు కేంద్ర ప్రభుత్వం తరఫున బలమైన వాదనలు వినిపిస్తానని ఆయన తెలియజేశారు. ఈయన బిజేపి లో రాష్ట్ర లీగల్ సెల్ కోకన్వీనర్ సేవలు అందించారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ తన స్నేహితుడు సీనియర్ న్యాయవాది మల్లికార్జున మూర్తి కి అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కు, ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శి మధుకర్ కి , సహకరించిన పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. దీనితో పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.


# వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలు పునరుద్ధరించాలి



**-జనవరి నెలలో చలో విజయవాడ -పాత్రికేయులు పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి**

విశాఖపట్నం, చైతన్యవారధి: లేబర్ కోడ్ల అమలును కేంద్రం ఉపసంహరించుకొని వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలను పునరుద్ధరించాలని, జర్నలిస్టులకు పెన్షన్ మంజూరు చేయాలని, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు తదితర సమస్యలపై జనవరి నెలాఖరులో చలో విజయవాడ కార్యక్రమం చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది. ఈ మేరకు విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది అని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు గురువారం తెలిపారు..సమావేశం ఫెడరేషన్ మహాసభను విశాఖపట్నంలో ఫిబ్రవరి నెలలోగా నిర్వహించాలని రాష్ట్ర నాయకత్వ ము. నిర్ణయించిందన్నారు. ఈ మహాసభకు ముఖ్యమంత్రిని ముఖ్య అతిథిగా ఆహ్వానించాలని, అన్ని రాజకీయ పార్టీల నాయకులను అతిధులుగా పిలవాలని సమావేశం నిర్ణయించిందన్నారు ..రాష్ట్ర ఫెడరేషన్ మహాసభ విశాఖపట్నంలో జరిగే నాటికి పెండింగ్ లో ఉన్న మిగిలిన జిల్లాల మహాసభలను పరిపూర్తి చేయాలని జిల్లా శాఖలకు ఆదేశించిందన్నారు. జర్నలిస్టుల విధి నిర్వహణకు ఆటంకం కలిగించే విధంగా ఉన్న డిజిటల్ ప్రైవసీ చట్టానికి సంబంధించిన అంశంపై చర్చించేందుకు న్యాయ కోవిదులు జర్నలిస్టులతో కూడిన రౌండ్ టేబుల్ సమావేశం లేదా సదస్సును డిసెంబరు నెలాఖరులోగా విజయవాడలో నిర్వహించాలని సమావేశం నిర్ణయించిందన్నారు. ఈ అంశంపై ఇప్పటికే ఎడిటర్స్ గిల్డ్ 35 అంశాలతో కూడిన వినతి పత్రాన్ని ఐటి శాఖ ముందు ఉంచినప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా నోటిఫికేషన్ జారీ చేయడం పట్ల సమావేశం తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసిందన్నారు..నేషనల్ అలియన్స్ జర్నలిస్ట్( ఎన్ ఎ జె)ఇచ్చిన పిలుపుమేరకు జర్నలిజాన్ని కాపాడేందుకు జర్నలిస్టును రక్షించేందుకు వీలైన రీతిలో కార్యక్రమాలు చేపట్టేందుకు జిల్లా శాఖలు సంసిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా శాఖలకు పిలుపు ఇచ్చిందన్నారు. సంఘ నిర్మాణాన్ని మరింత పటిష్ట పరిచేందుకు వీలుగా అన్ని జిల్లాల కార్యవర్గాలను తక్షణం సమావేశపరిచి చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంసిద్ధం చేయాలని కోరిందన్నారు..విజయవాడ బాలోత్సవ భవన్లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు వెంకట రావు, ప్రధాన కార్యదర్శి జి..ఆంజనేయులు తో పాటు రాష్ట్ర నాయకులు..అన్ని జిల్లాల నుంచి ఆఫీస్ బేరర్లు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. సోహార్ధ ప్రతినిధులుగా ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తమ వంతు తోడ్పాటు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ నుంచి హాజరైన ప్రతినిధులు హామీ ఇచ్చారు.

# ఈ నెల 11 నుంచి అటల్ మోదీ సుపరిపాలన బస్సు యాత్ర ప్రారంభం



గాజువాక, చైతన్యవారధి: పాతకర్నవానిపాలెం బిజేపి పార్టీ కార్యా లయంలో నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రాష్ట్ర మీడియా పేనలిస్ట్ డా. కరణంరెడ్డి నరసింగరావు పత్రికా ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శతజయంతి సందర్భంగా బిజేపి రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో అటల్ మోదీ సుపరిపాలన బస్సు యాత్ర జరుగుతుందని అన్నారు. ఈ యాత్ర 11న దర్మవరం నుండి ప్రారంభమై డిసెంబర్ 25 న అమరావతిలో ముగుస్తుందని అన్నారు. ప్రతి జిల్లాలో భారత రత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఆయా జిల్లాల్లో వున్న కూటమి మంత్రులు యంపిలు, శాసన సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు. ఈ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# కూటమి ప్రభుత్వంతోనే ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పెద్దపీట



**-నూతన భవన ప్రారంభోత్సవంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, పట్టభద్రులు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం జగన్**

గాజువాక, చైతన్యవారధి: గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ప్రభుత్వ హయాంలో నాడు నేడులో నిధుల కొరతతో మధ్యలో నిలిచిపోయిన పనులను రాష్ట్ర ప్రభుత్వ నిధులు మరియు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో తరగతి గదులు మరియు ల్యాబ్ గదులు పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు, పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం (జగన్) పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిదులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని అందులో భాగంగా గత ప్రభుత్వ హయాంలో మధ్యలో నిలిచిపోయిన భవనాన్ని ప్రభుత్వం మరియు దాతల సహకారంతో పూర్తి చేయించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కోగంటి లెనిన్ బాబు, విజయరామరాజు, రాజన్ రాజు,బొట్టా ప్రకాష్, కళ్లేపల్లి శ్రీనివాసవర్మ, జాన్ రమేష్, డీఈవో, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెలంపేట మురికివాడను సందర్శించిన జీవీఎంసీ కమిషనర్





**- 50 ఏళ్లు పైబడి నివసిస్తున్నాం ఇండ్లు నిర్మించి, మౌలిక వసతులు కల్పించండని కమిషనర్ను కోరిన నివాసితులు - పి పి పి మోడల్ లో బహుళ అంతస్తులు నిర్మించి అందిస్తాం - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

విశాఖపట్నం, చైతన్యవారధి: వెలంపేట మురికివాడలోని ప్రజలకు శాశ్వత నివాసం తో పాటు మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం ఆయన 4వ జోన్ 35వ వార్డు వెలంపేట మురికివాడను జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పివివి సత్యనారాయణ రాజు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెలంపేటలోని మురికివాడలో నివసిస్తున్న ప్రజలతో మాట్లాడుతూ ఎప్పటినుండి నివాసం ఉంటున్నారని, ఏ ఏ ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి ఏఏ పనులు చేస్తున్నారని ఆరా తీశారు. అలాగే వారి నివాసం ఉంటున్న ఇంటి లోపల కమిషనర్ పరిశీలించి, వారి ఆధార కార్డు, చిరునామా, డోర్ నెంబర్ మొదలైనవి పరిశీలించారు. మడగల వెంకయ్యమ్మ అనే వృద్ధురాలను ఎప్పటినుండి మీరు ఇక్కడ నివాసం ఉంటున్నారని కమిషనర్ ఆరా తీయగా, వెలంపేటలో దాదాపు 50 సంవత్సరాలు పైబడి ఇక్కడ జీవనం సాగిస్తున్నామని, ఈ మురికి వాటర్ లో నివసిస్తున్న వారందరూ ఇక్కడే పుట్టి పెరిగారని తెలిపారు. వెలంపేటలో ఎటువంటి మౌలిక వసతులు, తాగునీరు, పారిశుధ్యం, కాలువలు మొదలైనవి సరిగా లేవని, అలాగే మాకు ఇదే ప్రాంతంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని కమిషనర్ కు నివాసితులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ వెలంపేట మురికివాడలో దాదాపు 170 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, అందరికీ ఇల్లు నిర్మించేందుకు కోట్లాది రూపాయలు ఖర్చవుతుందని, అందుకు పిపిపి మోడల్ లో బహుళ అంతస్తులు నిర్మించి అందించేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని, అందుకు కొంత సొమ్ము నివాసితులు సమకూర్చుకోవాల్సి ఉన్నందున వారికి బ్యాంకు లోను సదుపాయం ఏర్పాటు చేస్తామని, అందుకు నివాసితులు ముందుకు వస్తే కొంత సొమ్ము బ్యాంకు లోన్ ద్వారా నెలనెలా కట్టవలసి ఉంటుందని తెలపగా నివాసితులు అందుకు అంగీకారం తెలిపారని కమిషనర్ తెలియజేశారు. నివాసితుల యొక్క పూర్తి సమాచారాన్ని సేకరించి వారికి బ్యాంక్ లోను ఏర్పాటుకు బ్యాంకర్లతో మాట్లాడి సమాచారం సిద్ధం చేయాలని యు సి డి ప్రాజెక్ట్ డైరెక్టర్ పిఎం సత్యవేణికి కమిషనర్ ఆదేశించారు. ఈ మురికివాడలో బహులంతస్తులో నివాసాల నిర్మాణం చేపట్టేందుకు అంచనాలను సిద్ధం చేయాలని, సంబంధిత ప్రణాళికలను సమర్పించాలని ప్రధాన ఇంజనీరు పీవీ సత్యనారాయణ రాజుకు, చీఫ్ సిటీ ప్లానర్ ప్రభాకర్ రావుకు కమిషనర్ ఆదేశించారు. నివాసితులలో కొంతమంది వృద్ధులకు ప్రభుత్వ పింఛన్లు అందలేదని కమిషనర్ కు తెలపగా ఆయా వివరాలు సేకరించి పింఛన్ల మంజూరుకు కార్యాచరణ చేపట్టాలని జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడును కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో డీసీపీ హరిదాస్, ఏసీబీ ఝాన్సీ లక్ష్మి ఏపిడి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపట్నంలో 88.35 కి.మీ. నగర రహదారుల అభివృద్ధికి రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ ఆమోదం

**- యాన్యుటి మోడల్ రోడ్ల అభివృద్ధికి రెండవ జోన్ లో కార్యాచరణను ప్రారంభించిన జీవీఎంసీ కమిషనర్**



విశాఖపట్నం, చైతన్యవారధి: యాన్యుటి మోడల్ రోడ్ల అభివృద్ధికి రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణ అభివృద్ధి శాఖ ఉత్తరవులను జారీ చేసిందని, ఆ దిశగా కార్యాచరణను వెంటనే ప్రారంభించడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. గురువారం ఆయన ఆన్యూటీ మోడల్ రోడ్ల అభివృద్ధి కార్యాచరణలో భాగంగా రెండవ జోన్ పరిధిలో కార్ షెడ్ నుండి పీఎం పాలెం రోడ్డును జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి వి సత్యనారాయణ రాజు చీఫ్ సిటీ ప్లానర్ ఏ ప్రభాకర్ రావు, జోనర్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ఇతర ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖపట్నంలో 88.35 కి.మీ. నగర రహదారుల అభివృద్ధికి రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ఆమోద ఉత్తర్వులను జారీ చేశారన్నారు . ఈ ప్రాజెక్టు పిపిపి- హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద, మొత్తం ?306.95 కోట్ల వ్యయంతో, పూర్తిగా జీవీఎంసీ అంతర్గత ఆదాయ వనరుల ద్వారా అమలు చేయబడనుందని, ఈ ప్రాజెక్టులో ప్రభుత్వ గ్రాంట్ అవసరం ఉండదనికమిషనర్ తెలిపారు. ప్రభుత్వ సూచనలు మేరకు ప్రాజెక్టు సాధ్యత అధ్య యనం, నాణ్యత పరిరక్షణ, రిస్క్ షేరింగ్, ప్రాజెక్టు మానిటరింగ్ వంటి అన్ని అంశాలను కచ్చితంగా అనుసరించి, నగర రహదారి మౌలిక వసతులను ఆధునిక ప్రమాణాలకు తీసుకెళ్లే దిశగా జీవీఎంసీ వేగంగా చర్యలు ప్రారంభిస్తుందన్నారు. విశాఖపట్నం ప్రజలకు ఉన్నత ప్రమాణాల రహదారి సదుపాయాలు అందించడానికి జీవీఎంసీ కట్టుబడి ఉందని కమిషనర్ పేర్కొన్నారు. ఈ రోడ్ల అభివృద్ధి కార్యాచరణలో భాగంగా జీవీఎంసీ రెండవ జోన్ పరిధిలో యాన్యుటి మోడల్ రోడ్డు అభివృద్ధికి కార్ షెడ్ జంక్షన్ నుండి పీఎం పాలెం రోడ్డును పరిశీలించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. పీఎం పాలెం ఆఖరి బస్ స్టాప్ వరకు, బాబా కాలేజ్ వరకు, సాయి ప్రియ లేఅవుట్ వరకు మూడు దశలలో 4.6 కిలోమీటర్ల ప్రస్తుతం ఉన్న రోడ్డును అన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ రోడ్డు అభివృద్ధిలో రోడ్డు విస్తరణ, సెంటర్ మీడియన్, గ్రీనరీ, రోడ్డు మార్కింగ్ పెయింటింగ్, రోడ్ స్టడ్లు, సైనేజులు, కాలువలు, కాలువల పై కవరింగ్ స్లాబులు, ఫుట్పాతులు, ఎఫ్ ఆర్ పి గ్రేటింగు, కేబుల్ లో కొరకు డక్టులు, స్ట్రీట్ లైటింగ్, బస్టాప్లు, కూర్చునే బెంచీలు, డస్ట్ బిన్లు, హోర్డింగులు తదితర అన్ని సదుపాయాలతో, ప్రజలు వాహనాల రాకపోకలకు వీలుగా అందమైన మొక్కలతో సుందరీ కరణతో రోడ్డు అభివృద్ధికి, నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రధాన ఇంజనీర్ కు చీఫ్ సిటీ ప్లానర్ కు, ఏపీ యు ఐ ఎం ఎల్ ప్రతినిధులకు అవసరమగు కార్యాచరణ వెంటనే చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. ఈ రోడ్డు విస్తరణ అభివృద్ధి కార్యక్రమం లో అవసరమగు కార్యాచరణ, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు కు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీరు శాంతిరాజ్, డిసిపి హరిదాస్, ఏసిపి శాస్త్రి, ఏపీ యుఐఎంఎల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన క్రియాశీలక సభ్యత్వంతోనే గౌరవం






**- గుర్తింపుతో పాటు నాయకత్వం, భరోసా లభిస్తుంది -జనసేనను బలపరిస్తే దేశాన్ని బలపరచినట్లే -జన సైనికులు, వీర మహిళల తెగింపు వల్లనే పదవులు వచ్చాయి -పదవులు లేకుండానే పద్నాలుగేళ్లు వ్యవస్థలతో పోరాడిన పవన్ కళ్యాణ్ -ప్రజలు ఇచ్చిన పదవులు, బాధ్యతలను జవాబుదారీతనంతో పని చేసి చూపిస్తున్నారు -నాయకులు ప్రతీ కార్యకర్తకు తోడుగా నిలవాలి - ఇకపై ఉత్తరాంధ్రలోని ఎచ్చెర్ల నియోజకవర్గం నుండే నా కార్యాచరణ -ఎమ్మెల్సీ, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు**

విశాఖ దక్షణం, చైతన్యవారధి: జనసేన క్రియాశీలక సభ్యత్వం ద్వారా గౌరవం, గుర్తింపు, నాయకత్వంతో పాటుగా భరోసా లభిస్తుందని, జనసేన పార్టీని బలపరిస్తే మనల్ని, మన కుటుంబాన్ని తద్వారా మన దేశాన్ని బలపరచినట్లేనని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు స్పష్టం చేశారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం విశాఖపట్నంలో జరిగిన జనసేన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కె.నాగబాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జనసేన నాయకులకి దక్కిన పదవులు జన సైనికులు, వీర మహిళల తెగింపు వల్లనే వచ్చాయని, నాయకులు అను నిత్యం ప్రతీ కార్యకర్తకు తోడుగా, భరోసాగా నిలవాలని అన్నారు. ఇక నుంచి ఉత్తరాంధ్రలోని ఎచ్చెర్ల నియోజకవర్గం నుండే రాజకీయ కార్యాచరణ ఉంటుందని ప్రకటించారు. సమాజంలో ఒంటరిగా ఎదుర్కొనలేని కొన్ని సమస్యలను జట్టుగా సాధించవచ్చుని, సభ్యత్వ నమోదు ద్వారా సంఖ్యా బలం పెరిగి సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని అన్నారు. ఎటువంటి పదవులు లేకుండానే పద్నాలుగేళ్లుగా వ్యవస్థలతో పోరాడిన జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గురువారం ప్రజలు ఇచ్చిన పదవులు, బాధ్యతలను జవాబుదారీతనంతో పని చేసి చూపిస్తున్నారని చెప్పారు. జనసేన కోసం పని చేసే కార్యకర్తలను నాయకులు గుర్తించలేకపోయినా, కొంచం ఆలస్యమైనా పవన్ కళ్యాణ్ తప్పనిసరిగా గుర్తిస్తారని అన్నారు. భవిష్యత్తులో స్థానిక, మున్సిపల్, కార్పొరేషన్, సాధారణ ఎన్నికల్లో బలంగా పనిచేసి మంచి ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని స్పష్టం చేశారు.

# ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడిన మోదీ

### పలు రంగాల్లో పరస్పర సహకారం పెంపుపై చర్చ



దిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోన్‌లో మాట్లాడారు. ద్వైపాక్షిక ఆర్థిక బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవడం సహా పలు అంశాలపై చర్చించారు. వాణిజ్యం, క్రిటికల్ సాంకేతికతలు, ఇంధనం, రక్షణ, భద్రత వంటి రంగాల్లో పరస్పర సహకారాన్ని విస్తరించుకోవడంపై సమాలోచనలు జరిపారు. ఉమ్మడి ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అంశాల్లో మరింత కలిసికట్టుగా పనిచేయాలని మోదీ, ట్రంప్ నిర్ణయించుకున్నారు. భారత్-అమెరికా సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యంలో పురోగతిని వారు సమీక్షించారు. అన్ని రంగాల్లో ద్వైపాక్షిక సహకారం నిలకడగా బలోపేతమవుతుండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఈ నెల విదేశాల్లో పర్యటించనున్నారు. ఆయన జోర్డాన్‌కు వెళ్తారు. అక్కణ్నుంచి ఇథియోపియాకు చేరుకుంటారు, ఒమన్‌కు వెళ్లి.. స్వదేశానికి తిరుగు ప్రయాణమవుతారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై ఆయా దేశాల అధినేతలతో మోదీ చర్చలు జరుపుతారు.

# మా ఆఫర్లతో సంతోషంగా ఉంటే.. యూఎస్ ట్రేడ్ డీల్‌పై సంతకం చేయాలి: పీయూష్ గోయల్



భారత్- అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చర్చలు కొనసాగుతున్నాయి. ఈ చర్చల్లో తమకు భారత్ నుంచి అత్యుత్తమమైన ట్రేడ్ ఆఫర్స్ అందాయంటూ అమెరికా వాణిజ్య ప్రతినిధి జెమీసన్ గ్రీర్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ స్పందించారు. మా ఆఫర్లతో సంతోషంగా ఉంటే ట్రేడ్ డీల్‌పై సంతకం చేయాలని వ్యాఖ్యానించారు. గ్రీర్ వ్యాఖ్యలపై విలేకరులు అడిగిన ప్రశ్నకు గోయల్ ఇలా స్పందించారు. 'ఆయన ఆనందాన్ని స్వాగతిస్తున్నాం. ఆయన చెప్పినట్లు భారత ఆఫర్స్‌తో నిజంగా సంతోషంగా ఉంటే.. వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయాలని కోరుతున్నా' అని అన్నారు. ఇక, అమెరికాతో అయిదు రౌండ్ల వాణిజ్య చర్చలు జరిగాయని గోయల్ తెలిపారు. ఆ దేశ డిప్యూటీ వాణిజ్య ప్రతినిధి రిక్ స్విట్జర్ భారత పర్యటనకు, ఈ చర్చలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. స్విట్జర్ పదవి చేపట్టిన తర్వాత తొలి భారత పర్యటన ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతానికి దోహదపడుతుందన్నారు. ఇక, యూఎస్‌తో వాణిజ్య చర్చలు సానుకూలంగా జరుగుతున్నట్లు తెలిపారు.

# 3 కోట్ల ఐఆర్‌సీటీసీ ఖాతాలపై కేంద్రం కొరడా



తత్కాల్ టికెట్ల జారీ విషయంలో ఇటీవల అనేక మార్పులకు శ్రీకారం చుట్టిన కేంద్ర ప్రభుత్వం.. ఐఆర్‌సీటీసీ ఖాతాల ఏరివేతనూ అదే స్థాయిలో చేపట్టింది. ఇందులో భాగంగా ఈ ఏడాదిలో జనవరి నుంచి ఇప్పటి వరకు 3.02 కోట్ల అనుమానాస్పద యూజర్ ఐడీలను డీయాక్టివేట్ చేసినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. అకామై వంటి యాంటీ బాట్ టెక్నాలజీని వినియోగించి నకిలీ, ఆటోమేటెడ్ ప్రయత్నాలను అడ్డుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు లోక్‌సభలో ఆయన ఓ ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. సామాన్యులకు సాధారణ, తత్కాల్ టికెట్లు అందేలా రిజర్వేషన్ వ్యవస్థ తీర్చిదిద్దేందుకు అనేక చర్యలు తీసుకున్నట్లు మంత్రి వెల్లడించారు. తత్కాల్ వ్యవస్థలో పారదర్శకత తీసుకొచ్చేందుకు ఆధార్ బేస్డ్ ఓటీపీ వ్యవస్థను దశలవారీగా అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. ప్రస్తుతం 322 రైళ్లకు దీన్ని వర్తింపజేశామన్నారు. దీని ద్వారా ఆయా రైళ్లలో తత్కాల్ టికెట్ల అందుబాటు సమయం దాదాపు 65 శాతం మేర పెరిగిందని చెప్పారు. అలాగే రిజర్వేషన్ కౌంటర్ల వద్ద తత్కాల్ బుకింగ్స్‌కు ఓటీపీ వెరిఫికేషన్ విధానాన్ని డిసెంబర్ 4 వరకు 211 రైళ్లకు వర్తింపజేసినట్లు తెలిపారు. దీనివల్ల 96 పాపులర్ ట్రైన్ల టికెట్ల అందుబాటు సమయం 95 శాతం మేర పెరిగిందని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

# ఆక్రమణదారులను ఖాళీ చేయించడంలో రాష్ట్ర అద్దె చట్టాలపై కేంద్ర శాసనమే చెల్లుతుంది

### సుప్రీంకోర్టు కీలక తీర్పు



దిల్లీ: ప్రభుత్వ రంగ సంస్థలు(పీఎస్‌యూ) తమ ఆస్తులను తిరిగి పొందడానికి దోహదపడే కీలకమైన నిర్ణయాన్ని సుప్రీంకోర్టు వెలువరించింది. ఏదైనా ఆస్తిపై వివాదం తలెత్తితే... రాష్ట్రాలు తీసుకొచ్చిన అద్దె చట్టాల కన్నా కేంద్ర ప్రభుత్వం 1971లో చేసిన ప్రభుత్వ ప్రాంగణాల (ఆక్రమణదారులను ఖాళీ చేయించడం) శాసనానిదే పైచేయి అవుతుందని త్రిసభ్య ధర్మాసనం తీర్పునిచ్చింది. ప్రభుత్వ ప్రాంగణాల చట్టం.. వెనుకటి తేదీ నుంచి కూడా వర్తిస్తుందని తెలిపింది. జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ), జాతీయ బ్యాంకులు వంటి ప్రభుత్వ రంగ సంస్థల భూముల్లో 1958 నుంచి తిష్ట వేసిన వ్యక్తులనూ ఖాళీ చేయించటానికి ఈ చట్టం ఉపకరిస్తుందని పేర్కొంది. ఈ విషయంలో రాష్ట్రాల అద్దె చట్టాల్లోని నిబంధనలు అవరోధంకాబోవని స్పష్టం చేసింది. త్రిసభ్య ధర్మాసనంలో జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి.అంజరియా సభ్యులుగా ఉన్నారు. ప్రభుత్వ ప్రాంగణాల చట్టం, రాష్ట్ర అద్దె నియంత్రణ చట్టాల్లోని నిబంధనలకు సంబంధించి ఏర్పడిన ఓ వివాదంలో సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును త్రిసభ్య ధర్మాసనం తప్పుపట్టింది. ఇలాంటి వివాదంలో అయిదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పునకు భిన్నంగా ద్విసభ్య ధర్మాసన నిర్ణయం ఉందని ఆక్షేపించింది.

# లక్ష మందికి ఉపాధి

**- వివిధ ప్రాజెక్టులకు మంత్రివర్గం పచ్చజెండా - రూ.16,060 కోట్ల పెట్టుబడులకు ఆమోదం - క్వాంటమ్ వ్యాలీలోకి కొత్తగా మరో 7 ప్రాజెక్టులు**



అమరావతి: రాష్ట్రంలో లక్ష మందికి పైగా ఉపాధి కల్పించే ప్రాజెక్టులకు మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. ఇందులో క్వాంటమ్ కంప్యూటర్స్, ఐటీ, సౌరశక్తి, కెమికల్, ఫార్మా, ఆహారశుద్ధి, బయోఫ్యూయల్స్ రంగాల్లో పెట్టుబడులు ఉన్నాయి. ఇవి కాక ఆతిథ్య రంగంలో హోటళ్లు, కన్వెన్షన్ హాళ్ల నిర్మాణం వంటివి ఉన్నాయి. ఇంతకుముందు ఎస్ఐపీబీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రిమండలి ముందు ఉంచి ఆమోదించారు. మొత్తం రూ. 16,060 కోట్ల విలువైన పెట్టుబడులకు పచ్చజెండా ఊపారు. అమరావతిలో ఏర్పాటు కాబోతున్న క్వాంటమ్ వ్యాలీలోకి కొత్త ప్రాజెక్టులు రానున్నాయి. దాదాపు 7 క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రాజెక్టులు చేపట్టేందుకు పెట్టుబడులు వస్తున్నాయి. అమరావతిలో లోక్‌భవన్ నిర్మాణానికి ఎల్-1 టెండర్‌ను ఆమోదించి పనులు చేపట్టేందుకు ఆమోదించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో మంత్రిమండలి సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకుంది. సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి వీటిని విలేకర్లకు వెల్లడించారు.

# పవన్‌కల్యాణ్‌కు మంత్రుల కృతజ్ఞతలు

**ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు తెలుపుతున్న మంత్రులు వంగలపూడి అనిత, డీవీబీ స్వామి, అనగాని సత్యప్రసాద్, సవిత, నిమ్మల రామానాయుడు**



అమరావతి: గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంపై ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు పలువురు మంత్రులు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రివర్గ సమావేశానికి ముందు ఆయనను మంత్రులు పయ్యావుల కేశవ్, అనిత, నారాయణ, నాదెండ్ల మనోహర్, సవిత, డోలా బాల శ్రీవీరాంజనేయస్వామి, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, రాంప్రసాద్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, కందుల దుర్గేశ్ కలిశారు. వైకాపా హయాంలో విధ్వంసమైన రహదారులతో ప్రజలు చాలా అవస్థలు పడ్డారని, ఆ రోడ్లు ఇప్పుడు బాగవుతున్నాయని పేర్కొన్నారు. అందుకే ప్రజల తరఫున తాము కృతజ్ఞతలు చెబుతున్నామని వెల్లడించారు.

# పారిశ్రామికవేత్తలకు 21 రోజుల్లో అనుమతులిస్తాం

### కెనడాలో మంత్రి లోకేశ్




అమరావతి: ఏఐ, క్లీన్‌టెక్, పునరుత్పాదక విద్యుత్, మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడులకు కెనడా సహకారం అందించాలని మంత్రి లోకేశ్ కోరారు. ఆ దేశ పర్యటనలో భాగంగా టొరంటో కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా కపిధ్వజ ప్రతాప్‌సింగ్‌తో మంత్రి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. 'ఏపీకి పెట్టుబడులతో వచ్చే పారిశ్రామికవేత్తలకు సింగిల్ విండో విధానంలో 21 రోజుల్లో అన్ని అనుమతులూ ఇస్తాం. పెట్టుబడిదారుల అనుకూల విధానాలను అనుసరించడంతో 18 నెలల్లో రూ. 23.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో సహకారాన్ని అందించాలి' అని కోరారు. తమ వంతు సహకారాన్ని అందిస్తామని ప్రతాప్‌సింగ్ హామీ ఇచ్చారు. ఏపీలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్ల ఏర్పాటుకు అత్యుత్తమ ప్రోత్సాహకాలు అందిస్తున్నామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. కెనడా-ఇండియా బిజినెస్ కౌన్సిల్ (సీఐబీసీ) ప్రెసిడెంట్ విక్టర్ థామస్‌తో ఆయన భేటీ అయ్యారు. 'విమానాశ్రయాలు, పోర్టులు, లాజిస్టిక్స్, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు కెనడా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి. రాజధాని అమరావతిలో రూ. 65 వేల కోట్లతో పనులు చేస్తున్నాం. గూగుల్ విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది' అని పేర్కొన్నారు. ఏపీ పారిశ్రామికాభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని థామస్ పేర్కొన్నారు.

# అల్లూరి జిల్లా బస్సు ప్రమాద ఘటనపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి




తాడేపల్లి: అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు వైఎస్ జగన్ సంతాపం తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలంటూ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా.. అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పలువురు యాత్రికులు మరణించడం అత్యంత విషాదకరమని వైఎస్ జగన్ అన్నారు. చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో యాత్రికుల ప్రైవేట్ బస్సు లోయలో పడి పలువురు మృతిచెందారు. అనేకమంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

# చికెన్‌ను ఇష్టంగా తింటున్నారా..?




మంసాహార ప్రియుల్లో చికెన్ అంటే ఇష్టపడని వారంటూ ఉండరు.. కోడి మాంసంతో ఎన్నో రకాల రుచికరమైన వంటలను తయారు చేస్తారు.. అయితే, చికెన్ తినడం మంచిదే.. కానీ.. ప్రస్తుతం కోళ్లు ఉత్పత్తి అవుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది.. మీరు కొని తినే చికెన్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలకంటే.. హానికర విషయాలే ఎక్కువ అంటూ నివేదికలు పేర్కొంటున్నాయి. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సిఎస్‌ఇ)లోని లేబొరేటరీ పరిశోధనలో చికెన్‌లో 40 శాతం యాంటీబయాటిక్ అవశేషాలు ఉన్నాయని కనుగొన్నారు. చికెన్‌లో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు ఉంటాయని పరిగణిస్తారు. కానీ ఇటీవలి కొన్ని పరిశోధనలు దీనిని తినే వ్యక్తులలో రోగనిరోధక శక్తి బలహీనపడవచ్చని, యాంటీబయాటిక్స్‌కు తక్కువ అవకాశం ఉందని కూడా వెల్లడించింది. కోళ్లకు వివిధ రకాల వ్యాధుల నుంచి రక్షణ కల్పించేందుకు లేదా అవి వేగంగా పెరిగేందుకు, బరువు పెరగడానికి యాంటీబయాటిక్స్ ఇంజెక్షన్లు ఇస్తారు. కాబట్టి మీరు ఆ చికెన్ తింటే, అది మీ శరీరంపై ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది. ఎందుకంటే చికెన్‌లోని యాంటీబయాటిక్స్ మీ శరీరంలోకి వెళ్తాయి. ఆ తరువాత, మీ శరీరం దానికి అలవాటుపడుతుంది. అయితే, ఒక వ్యక్తి అనారోగ్యానికి గురైనప్పుడు, యాంటీబయాటిక్స్ తగినంత వేగంగా పని చేయవు.. కాబట్టి వారికి ఎక్కువ మోతాదులను ఇస్తారు. ఇవన్నీ అంశాలు శరీరానికి హాని కలిగించేవే అని పేర్కొంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్-19 మహమ్మారి సమయంలో యాంటీబయాటిక్స్‌ను విచక్షణారహితంగా ఉపయోగించారని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక పేర్కొంది. కానీ చాలా మంది ఇప్పుడు యాంటీబయాటిక్స్ ప్రభావాన్ని చూడటం లేదు. దాదాపు 75 శాతం మంది రోగులు యాంటీబయాటిక్స్‌తో చికిత్స పొందుతున్నారని %ఔనూ% నివేదిక కనుగొంది. కానీ అది పని చేయనప్పుడు, ఎక్కువ మోతాదులు అవసరం.. కానీ శరీరం కూడా దానికి ప్రతిస్పందించడం ఆపే సమయం వస్తుందని.. నివేదికలు తెలుపుతున్నాయి. జూ౦×ణ-19 మహమ్మారి సమయంలో యాంటీబయాటిక్ వాడకం ప్రబలంగా ఉంది. తూర్పు మధ్యధరా, ఆఫ్రికన్ ప్రాంతంలో ఇది 83 శాతం పెరిగింది. అయితే పశ్చిమ పసిఫిక్ ప్రాంతంలో ఇది 33 శాతం పెరిగింది. తీవ్రమైన జూ౦×ణ-19 ఉన్న వ్యక్తులకు అత్యధిక మోతాదులో యాంటీబయాటిక్స్ ఇచ్చినట్లు నివేదికలు తెలిపాయి. రోగికి యాంటీబయాటిక్స్ అవసరమైనప్పుడు, దుష్ప్రభావాలు కూడా ఉంటాయి. అనవసరంగా ఉపయోగించినప్పుడు, అవి ప్రమాదాన్ని కలిగిస్తాయి. జనవరి 2020- మార్చి 2023 మధ్య 65 దేశాల్లోని ఆసుపత్రులలో చేరిన 4,50,000 మంది రోగుల డేటా ఆధారంగా ఈ ఫలితాలు కనుగొన్నట్లు సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సిఎస్‌ఇ)లోని లేబొరేటరీ పరిశోధన తెలిపింది.

# యవ్వనంగా కనిపించాలనుకుంటున్నారా..?



నెయ్యి తింటే ఎముకల దృఢత్వం పెరుగుతుంది. దృష్టి సమస్యలు దూరమవుతాయి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. జీవక్రియ ప్రక్రియ పెరుగుతుంది. నెయ్యిలో బ్యూట్రిక్ యాసిడ్ కూడా ఉంటుంది. ఇది శరీరంలో మంటను తగ్గిస్తుంది. నెయ్యి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పేగు మంటను తగ్గిస్తుంది. అయితే ఈ సమయంలో నెయ్యి తింటేనే ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. నెయ్యిని కొన్ని పదార్థాలతో కలిపి ఎప్పుడూ తినకూడదని కూడా అంటారు. కాబట్టి అలాంటి పదార్థలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఆయుర్వేదం ప్రకారం నెయ్యి తీసుకోవడం చాలా మంచిది. ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో కాస్త ఆవు నెయ్యి కలిపి తాగడం వల్ల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అయితే నెయ్యి ఆరోగ్యానికి మాత్రమే కాకుండా చర్మానికి కూడా అనేక విధాలుగా మేలు చేస్తుందని మీకు తెలుసా? చర్మం పొడిబారినప్పుడు నెయ్యి రాయాలి. ఇది చర్మానికి సహజమైన మెరుపును తెస్తుంది. నెయ్యిలో విటమిన్ ఇ, ఎ, కె వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో చర్మం కాంతివంతంగా ఉంటుంది. పగిలిన పెదవులపై గోరువెచ్చని నెయ్యిని పూయడం వల్ల పెదవుల చర్మానికి మంచి పోషణను అందుతుంది. అలాగే పొడి బారి పొరలు పొరలుగా కనిపించే పెదవుల చర్మాన్ని నెయ్యితో సున్నితంగా స్క్రబ్ చేస్తే మృదువైన, చక్కటి పెదాలను మీ సొంతం చేసుకోవచ్చు. అలాగే, డార్క్ సర్కిల్స్, కళ్ల కింద ఉండే నల్లటి వలయాలతో ఇబ్బంది పడేవారు నెయ్యిని తమ కళ్ల చుట్టూ తరచుగా రాసుకోవడం వల్ల డార్క్ సర్కిల్స్ సమస్యను తగ్గించుకోవచ్చు. కంటి కింద చర్మాన్ని ఒత్తిడి నుంచి దూరం చూసి మెరిసేలా చేయడంలో నెయ్యి బాగా ఉపయోగపడుతుంది. కొద్దిగా నెయ్యితో ముఖం, మెడపై మర్దన చేయడం వల్ల చర్మం మృదువుగా మారుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల చర్మాన్ని డ్యామేజ్ కాకుండా కాపాడుతాయి. ఇది వృద్ధాప్య ప్రారంభ సంకేతాలను కూడా నివారిస్తుంది. మీరు చర్మంపై ఉపయోగించే కొన్ని ఇంటి నివారణలకు నెయ్యిని వాడుకోవచ్చు. అర చెంచా నెయ్యిలో చిటికెడు పసుపు కలిపి ముఖానికి బాగా పట్టించాలి. 15 నిమిషాలు అలాగే ఉంచి, నీళ్లతో ముఖం కడుక్కోవాలి. ఇది చర్మాన్ని క్లియర్ చేస్తుంది. సహజమైన మెరుపును ఇస్తుంది. చాలా మంది కాడ్ లివర్ ఆయిల్ ఫేస్ ప్యాక్ వాడుతుంటారు. కడ్లీ పిండిలో కాస్త నెయ్యి కలిపి ముఖానికి రాసుకోవచ్చు. తేనెలో నెయ్యి కలిపి ముఖానికి రాసుకుంటే చర్మం మృదువుగా, తేమగా మారుతుంది.

# గర్భిణీలు వేసవిలో తినే ఆహారంలో వీటిని చేర్చుకోండి..



గర్భధారణ సమయంలో మహిళలు తమ ఆరోగ్యంపై రెట్టింపు శ్రద్ధ వహించాలి. ఎందుకంటే ఈ సమయంలో గర్భిణీ స్త్రీల మంచి, చెడు ఆరోగ్యం కూడా కడుపులోని శిశువు ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. గర్భధారణ సమయంలో ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. వాస్తవానికి ఈ సమయంలో స్త్రీ తన కోసం మాత్రమే కాదు బిడ్డకు పోషకాహారాన్ని అందించడానికి తగిన ఆహారాన్ని తినాల్సి ఉంది. ప్రస్తుతం వేసవిలో గర్భధారణ దశలో ఉన్న మహిళలు తమ ఆహారంలో పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని చేర్చుకోవాలి. ఈ ఆహారం శరీరాన్ని తేమగా, చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. వేడి, ఉష్ణోగ్రతలతో అందరి పరిస్థితి దయనీయంగా మారింది. ఈ సమయంలో గర్భిణీ స్త్రీలు వేడి వాతావరణం కారణంగా మరింత అలసిపోయి, బలహీనంగా ఉంటారు. కనుక శక్తిని, పోషణను అందించడమే కాకుండా శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడే ఆ ఆహారాలు ఏవో తెలుసుకుందాం. వేసవిలో గర్భిణీ స్త్రీలు తాము తినే ఆహారంలో పెరుగును చేర్చుకోవచ్చు. క్యాల్షియం సమృద్ధిగా ఉండటమే కాకుండా.. పెరుగులో విటమిన్ డి, ప్రోటీన్‌తో సహా అనేక పోషకాలు ఉన్నాయి. ఇందులో ఉండే మంచి బ్యాక్టీరియా మంచి పేగు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది. పెరుగు తీసుకోవడం వల్ల శరీరం చల్లగా ఉంటుంది. వేసవిలో శరీరంలో నీటి కొరత చాలా తీవ్రమైన పరిస్థితికి దారి తీస్తుంది. అందుకే శరీరం హైడ్రేట్ గా ఉండటానికి, గర్భిణీ స్త్రీలు తమ ఆహారంలో త్రాగునీటితో పాటు కొబ్బరి నీటిని కూడా చేర్చుకోవాలి. కొబ్బరి నీరు సహజ ఎలక్ట్రోలైట్‌గా పనిచేసి శరీరానికి తక్షణ శక్తిని అందించడంలో సహాయపడుతుంది. అటువంటి పరిస్థితిలో గర్భధారణ సమయంలో అలసట, బలహీనత నుంచి రక్షించబడతారు. పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. గర్భధారణ సమయంలో వివిధ రకాల పండ్లను ఆహారంలో చేర్చుకోవాలి. ముఖ్యంగా వేసవిలో, నీరు అధికంగా ఉండే సీజనల్ పండ్లను తినే ఆహారంలో చేర్చుకోండి. గర్భిణీలు వేసవిలో తమ ఆహారంలో సొరకాయ, పొట్లకాయ, టమాటా, బీరకాయ వంటి కూరగాయలను చేర్చుకోవాలి. ఈ కూరగాయలు చాలా తేలికగా జీర్ణమవుతాయి. వీటిలో నీరు కూడా సమృద్ధిగా ఉంటుంది. ఇవే కాదు దోసకాయ, ఉల్లిపాయ మొదలైన వాటిని సలాడ్‌గా తినండి.

# అరికాళ్లలో మంట ఎందుకు వస్తుంది?




కొన్ని ఆరోగ్య సమస్యలు వినడానికి చిన్నవిగానే అనిపిస్తాయి. కానీ వాటిని భరించడం చాలా కష్టం. అలాంటి వాటిలో అరికాళ్లల్లో మంట ఒకటి. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా చాలామంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. అయితే ఇదేదో స్మాల్ ఇష్యూ అనే ధోరణితో నిర్లక్ష్యం చేయడంవల్ల చివరి దశలో మరింత రిస్క్ పెరుగుతుందని నిపుణులు చెప్తున్నారు. వాస్తవానికి ఈ ప్రాబ్లం ఎందుకు వస్తుంది? ఏదైనా రోగాలకు సంకేతమా? తదితర విషయాలను చర్చిద్దాం. నిపుణులు ప్రకారం.. అరికాళ్లల్లో మంట రావడానికి ఇతర అనారోగ్యాలు కూడా కారణం అవుతుంటాయి. ముఖ్యంగా డయాబెటిక్ న్యూరోపతితో బాధపడేవారిలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. రక్తంలో షుగర్ లెవల్స్ ఎక్కువ కాలంపాటు కంట్రోల్లో లేకపోవడం వల్ల కూడా అరికాళ్లల్లో మంట వస్తుంది. ఎందుకంటే ఈ పరిస్థితలో మధుమేహ బాధితుల్లోని రక్తనాళాలు బలహీన పడతాయి. దీనివల్ల అవి తన పనితీరును మెరుగు పరుచుకునే క్రమంలో అరికాళ్లలో జలదరింపు, మంట వంటివి వస్తుంటాయి. శరీరంలో అవసరమైన పోషకాలు, విటమిన్ల లోపం ఏర్పడినప్పుడు కూడా అరికాళ్లు లేదా పాదాల్లో మంట వస్తుంది. ఇటీవల చాలామంది విటమిన్ బి 12, బి 6, బి 9 వంటి ఫోలేట్ లోపాలతో బాధపడుతున్నారని వైద్య నిపుణులు చెప్తున్నారు. దీనివల్ల అరికాళ్లలో మంట, చికాకు వంటివే కాకుండా ఇతర అనారోగ్యాలకు దారితీయవచ్చు. పాదాలు, కండరాల మధ్య బ్యాలెన్స్ తప్పే చాన్సెస్ ఉంటాయి. రక్త హీనతవల్ల కూడా అరికాళ్లు తిమ్మిరి పట్టడం, మంట పుట్టడం సంభిస్తుంది. అయితే రక్త హీనత పురుషులకంటే స్త్రీలలో ఎక్కువగా కనిపిస్తుందని నివేదికలు పేర్కొంటున్నాయి. వాస్తవానికి శరీరంలో ఎర్ర రక్త కణాల సంఖ్య తగ్గడం, విటమిన్ బి లోపం ఏర్పడటం కారణంగా మహిళల్లో రక్తహీనత ఏర్పడుతుది. దీంతో శారీరక బలహీనత, శ్వాసకోశ ఇబ్బందులు వస్తాయి. అలాగే హైపోథైరాయిడ్, వివిధ హార్మోన్ల ఇంబ్యాలెన్స్ వల్ల కూడా నరాలు దెబ్బతింటుంటాయి. దీని కారణంగా స్త్రీలు అరికాళ్లల్లో మంట సమస్యను ఎక్కువగా ఎదుర్కొనే చాన్సెస్ ఉంటాయి. 2016 అధ్యయనం ప్రకారం థైరాయిడ్ గ్రంథి యాక్టివ్‌గా లేకపోవడం వల్ల కూడా అరికాళ్లల్లో మంట వస్తుంది. కిడ్నీల్లో సమస్యలు ఉంటే కూడా అరికాళ్లల్లో మంట పుడుతుంది. మూత్ర పిండాలు సరిగ్గా పనిచేయలేని పరిస్థితికి ఇది నిదర్శనంగా చెప్పవచ్చు. ఎందుకంటే కిడ్నీల పనితీరు మందగించినప్పుడు రక్తంలో టాక్సిన్స్ పేరుకుపోతుంటాయి. దీనిక కారణంగా పెరిఫెరల్ న్యూరోపతి అనే సమస్య కూడా వస్తుంది. ఫలితంగా పాదాలు లేదా అరికాళ్లల్లో మంట పుడుతుంటాయి. కాబట్టి అరికాళ్లల్లో మంటను చిన్న సమస్యే కదా అని నిర్లక్ష్యం చేయవద్దని నిపుణులు సూచిస్తున్నారు. ఐదారు రోజులకు మించి డైలీ అరికాళ్లల్లో మంట పుడుతుంటే గనుక వెంటనే డాక్టర్లను సంప్రదించాలి. ఎందుకంటే అది వివిధ రోగాలకు సంకేతం కావచ్చు.

# ఈ ఆలయానికి ఒక్కసారి వెళితే చాలు..



చాలా మందికి వారి జాతక చక్రంలో కాల సర్ప దోషం యోగం ఉంటుంది. ఇలాంటి దోషాలు వచ్చినప్పుడు జ్యోతిష్యం ప్రకారం కొన్ని పరిహారాలు చేసుకోవాల్సి ఉంటుంది. అయితే ఎలాంటి పరిహారాలు లేకుండా కూడా కాల సర్పదోషాన్ని తొలగించవచ్చని చాలా మందికి తెలిసి ఉండదు. ఏంటి ఇది నిజమా అనుకుంటున్నారు కదా, ముమ్మాటికి ఇది నిజం అంటున్నారు పండితులు. కాలసర్ప యోగం ఉన్నవారు ఈ ఆలయానికి వెళితే చాలు దోషాలన్నీ తొలగిపోతాయని ప్రజలు నమ్ముతారు. మరి ఆ క్షేత్రం ఎక్కడ ఉంది. ఆలయ విశిష్టత ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రతి నిత్యం ఈ ఆలయానికి భక్తులు వస్తుంటారు. ముఖ్యంగా నాగపంచమి రోజున భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. ఎందుకంటే ఎలాంటి జ్యోతిష్య పరిహారాలు లేకుండా ఈ ఆలయంలో కాలసర్ప దోషం తొలగిపోతుంది. కాలసర్ప దోషాన్ని తొలగించే ఆలయం ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్‌లో వెలసింది. ఈ ఆలయం దర్యాగంజ్ ప్రాంతానికి ఉత్తరం వైపున ఉంది. ఈ ఆలయంలో నాగరాజు, వాసుకి దేవతలుగా కొలువై ఉన్నారు. ఆ దేవాలయం పేరు కూడా నాగరాజు వాసుకి దేవాలయం. ఇతర ఆలయాలతో పోలిస్తే ఈ ఆలయానికి చాలా ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని అక్కడి ప్రజలు చెబుతున్నారు. అందుకే నాగరాజు దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి సందర్శకులు ఈ ఆలయానికి వస్తుంటారు. పూజా సామాగ్రిని నాగరాజు వాసుకి ఆలయానికి తీసుకెళ్లినంతనే కాలసర్ప దోషం నుండి విముక్తి పొందవచ్చని ఆలయ పూజారులు చెబుతున్నారు. అలాగే ఇక్కడ పూజ చేసే విధానాన్ని కూడా వివరించారు. ముందుగా ప్రయాగ సంగమంలో స్నానం చేయాలట. తర్వాత శనగలు, పువ్వుల దండ, పాలతో వాసుకి నాగ ఆలయానికి వెళ్లాలి. దీని తరువాత, వాసుకి నాగని సందర్శించి పూజా సామాగ్రిని నాగదేవునికి సమర్పించి కాలసర్ప దోషాన్ని తొలగించమని ప్రార్థిస్తే దోషాలన్నీ తొలగిపోతాయని చెబుతారు. గంగాదేవి స్వర్గం నుండి పాతాళానికి వెళ్లిందని పురాణాలలో వర్ణించారు. పాతాళంలో ప్రవహిస్తూ నాగరాజు వాసుకి గుమ్మాన్ని తాకిందని పురాణాలు చెబుతున్నాయి. అప్పటి నుంచి ఈ ప్రదేశంలో భోగవతి తీర్థం ఏర్పడిందని చెబుతున్నారు. దీని తరువాత నాగరాజు వాసుకి, మిగిలిన దేవతలు పాతాళాన్ని వదిలి వేణుమాధవుని దర్శనం చేసుకోవడానికి ప్రయాగకు వెళ్లారట. నాగరాజు వాసుకి ప్రయాగకు వెళ్లినప్పుడు భోగవతి తీర్థం కూడా ప్రయాగకు వచ్చినట్లు పురాణాలు చెబుతున్నాయి.

# కరోనాను మించిన వైరస్..



ఇప్పటికే చైనా ల్యాబ్ నుంచి కరోనా వైరస్ లీక్ అయిందని, మిలియన్ల మంది చావుకు కారణమైందని ప్రపంచ దేశాలు అనుమానిస్తున్నాయి. అయితే ఇప్పుడు మరో వైరస్ కూడా ఇలాగే చైనా ల్యాబ్ నుంచి బయటకొచ్చిందని.. దానికి ఎక్స్ పోజ్ అయితే మూడు రోజుల్లో మనిషి మరణం తథ్యమని తాజా అధ్యయనం హెచ్చరిస్తుంది. సైన్స్ డైరెక్ట్ జనరల్ లో ప్రచురితమైన స్టడీ ప్రకారం.. ఎబోలా వైరస్ గురించి పూర్తిగా తెలుసుకునే ప్రయత్నంలో ఇదంతా జరిగినట్లు తెలుస్తోంది. చైనాలోని హెబీ మెడికల్ యూనివర్శిటీ శాస్త్రవేత్తలు ఎబోలా వ్యాధి లక్షణాలు విశ్లేషించే క్రమంలో ఈ వైరస్ పార్ట్స్ ఉపయోగించి కొత్త వైరస్ రూపొందించారు. అయితే ఈ జెనెటికల్ వైరస్ వేరియంట్ కు బహిర్గతమైన ఆ ల్యాబ్ లోని చిట్టి ఎలుకలు మూడు రోజులకే చనిపోయాయని, ఇది కరోనా కంటే పవర్ ఫుల్ వైరస్ అని రిపోర్ట్ చెప్తుంది. చైనా పరిశోధకులు ఎబోలా వైరస్‌లో కనిపించే గ్లైకోప్రొటీన్‌ను ఉపయోగించారని వెల్లడించింది అధ్యయనం. ఇది వైరస్ కణాలకు సోకడానికి, మానవ శరీరం అంతటా వ్యాపించేందుకు హెల్ప్ చేస్తుంది. తర్వాత మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ తో సహా ఎబోలా రోగులలో మాదిరిగా సిస్టమాటిక్ ఇల్ నెస్ కు కారణం అవుతుంది. ముఖ్యంగా ల్యాబ్ లో చిట్టి ఎలుకల కనుగుడ్లపై రక్తం గడ్డ కట్టినట్లు.. దృష్టి కోల్పోయినట్లు తెలుస్తుంది. లేబొరేటరీ యానిమల్ సెంటర్, చాంగ్‌చున్ వెటర్నరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, చైనీస్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్ జంతు ప్రయోగాత్మక కమిటీ ఆమోదించిన తర్వాత జంతు ప్రయోగాలు జరిగాయని అధ్యయనం పేర్కొంది. అయితే ఈ అధ్యయనంలో, నియంత్రిత ప్రయోగశాల వాతావరణంలో ఎబోలా లక్షణాలను సృష్టించడం తమ లక్ష్యమని చైనీస్ పరిశోధకులు హైలైట్ చేశారు. దాన్ని పూర్తిగా అర్థం చేసుకుని, నివారణ పద్ధతులను సులభతరం చేయాలని అనుకున్నారు. కానీ ఇది కాస్త డేంజరస్ వైరస్ వేరియంట్ కు దారితీసింది.

# మనిషికి సంపూర్ణ నిద్ర ఎన్నిగంటలు?



గొప్ప వ్యక్తులు జీవితంలో గొప్ప విషయాలను గురించి చెబుతుంటారు. వీటిలో మొదటిది ఆరోగ్యకరమైన శరీరం, రెండవది మంచి నిద్ర. కానీ నేటి కాలంలో మంచి నిద్ర పొందడం పెద్ద సమస్యగా మారింది. చెడు జీవనశైలి, ఫోన్ వాడకం, మాదకద్రవ్యాలు తీసుకోవడం మంచి నిద్రను రానివ్వవు. నిద్రలేమి కూడా అనేక వ్యాధులకు కారణమవుతోంది. దీనివల్ల ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు, మానసిక ఆరోగ్యం క్షీణించి ప్రజలు బాధితులుగా మారుతున్నారు. సోషల్ మీడియా యుగంలో నిద్రలేమి ఒక వ్యాధిగా మారుతోంది. ఈ సమస్య నుంచి బయటపడేందుకు ప్రజలు మందులు వేసుకుంటున్నారు. మరికొంతమంది సంవత్సరాలుగా చికిత్స తీసుకుంటారు. అయితే మంచి నిద్ర అంటే ఏమిటి, ఎన్ని గంటలు ఉండాలి, మంచి నిద్ర ఎలా పొందవచ్చు. ఇలాంటి అనేక ప్రశ్నలు చాలా మందికి వస్తుంటాయి. మరి ఆ సందేహాలకు సమాధానాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. అమెరికన్ అకాడమీ ఆఫ్ స్లీప్ మెడిసిన్ ప్రకారం ఒక వ్యక్తి రోజుకు కనీసం 8 గంటలు నిద్రపోవాలి. చాలా మంది చాలా గంటలు నిద్రించడానికి ప్రయత్నిస్తారు. కానీ ప్రతి ఒక్కరు అంతగా నిద్రపోరు. చాలా మంది వ్యక్తులు కేవలం 4 గంటలు మాత్రమే నిద్రపోతారు. కేవలం ఈ కాస్త సమయంలోనే తమ నిద్రను పూర్తి చేస్తారు. అసలు అది ఎలా సాధ్యం, మరి 8 గంటలు నిద్రపోయే వారికి, 4 గంటలు నిద్రపోయేవారి మధ్య తేడా ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. నిద్రపోయే గంటలు కాకుండా నిద్ర నాణ్యత ముఖ్యమని వైద్యనిపుణులు చెబుతున్నారు. చాలా వరకు పరిశోధనలు ఏడెనిమిది గంటల నిద్ర ఉత్తమమని చెబుతున్నాయి. అయితే ఇది నిజంగా వ్యక్తి పై ఆధారపడి ఉంటుంది. కొంతమంది వ్యక్తులు రాత్రుళ్లు 8 లేదా అంతకంటే తక్కువ గంటలు నిద్రపోతారు. కానీ వారు పూర్తిగా రిఫ్రెష్‌గా ఉంటారు. మరికొందరికి విశ్రాంతి తీసుకోవడానికి 8 గంటల కంటే ఎక్కువ సమయం పడుతుంది. అయినా వారి నిద్ర పూర్తికాక డ్రౌసీగా ఉంటారు. మరి కొంతమంది కేవలం 4 గంటల్లోనే నిద్రను పూర్తి చేసుకుంటారు. అయితే విశ్రాంతి తీసుకునే వ్యక్తి ఎంత సేపు గాఢ నిద్ర నిద్రపోతాడనే దాని పై ఆధారపడి ఉంటుంది. ఎక్కువ సమయం గాఢంగా నిద్రపోయేవారు 4 గంటల పాటు నిద్రిస్తే సరిపోతుందంటున్నారు నిపుణులు. వారిని డీప్ స్లీపర్స్ అంటారు. అలాంటి వ్యక్తులు తక్కువ నిద్రపోయిన తర్వాత కూడా ఎటువంటి అనారోగ్య సమస్యలను ఎదుర్కోరు. అయితే తేలికగా నిద్రపోయే వారు 7 నుండి 8 గంటల పాటు నిద్రపోయిన తర్వాత కూడా అసంపూర్ణమైన నిద్రను అనుభవిస్తారు. వీటిని లైట్ స్లీపర్స్ అంటారు.

# ఆ సమస్య ఉన్నవారు దానిమ్మ పండు ప్రమాదమే!



చూడగానే ఎర్రగా నోరూరించే పండు దానిమ్మ. ఈ పండుని తినడానికి అందరు ఇష్టపడతారు. దానిమ్మ పండును తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. ఐరన్ లోపంతో బాధపడేవారు దీన్ని ప్రతి రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో రక్త లోపం ఉండదు. ప్రతిరోజు దానిమ్మ పండును తీసుకోవడం వల్ల శరీరంలో ఎనర్జీ మెయింటైన్ అవుతుంది. దానిమ్మ పండును తినడం వల్ల అనేక ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అయితే అందరికీ ప్రతిరోజు దానిమ్మ పండును తినడం హానికరమని చెప్పబడింది. ఈ క్రమంలో ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారంటే అటువంటి సమస్యలు ఉన్నవారు దానిమ్మ పండుని ఎక్కువ మోతాదులో తీసుకోవద్దు అంటున్నారు. దానిమ్మ పండును అలర్జీ సమస్యలతో బాధపడేవారు తినకుండా ఉంటే మంచిదని చెబుతున్నారు. ఎందుకంటే అలర్జీలతో బాధపడేవారు దానిమ్మ పండ్లు తింటే శరీరంలో రక్తాన్ని పెంచడం వల్ల మరింత ఎక్కువగా ఇబ్బంది పడాల్సి వస్తుంది. దీంతో ఎర్రటి దద్దుర్లు వచ్చే అవకాశం ఉందంటున్నారు. దానిమ్మ శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి రక్త ప్రసరణ మందగించే అవకాశం ఉంటుంది. అందుకే తక్కువ రక్తపోటు ఉన్నవారు దానిమ్మ పండ్లు తినకూడదని సలహా ఇస్తున్నారు. హై బీపీ ఉన్నవారికి దానిమ్మ పండ్లు తినడం మేలు చేస్తుంది కానీ, లో బీపీ ఉన్నవారు దానిమ్మ పండ్లు తింటే హాని కలిగిస్తోందంట. దానిమ్మ పండ్లు తినాలి అనుకునేవారు ఎసిడిటీ సమస్యతో బాధపడితే దానిమ్మ పండును తినకుండా ఉంటేనే మంచిదని సూచిస్తున్నారు. దానిమ్మలో ఉండే ఆమ్లత్వ లక్షణాలు ఎసిడిటీని మరింత పెంచి అనారోగ్యాన్ని కలిగిస్తుంది. మలబద్ధకంతో బాధ పడేవారు ఈ పండ్లు ప్రతిరోజు తినడం మంచిది కాదు. తింటే వారి సమస్య మరింత తీవ్రతరమవుతుంది. ఇన్ఫ్లుఎంజా సమస్యతో లేదా దగ్గుతో బాధపడేవారు వీటిని తినకూడదు. ఇది ఇన్ఫెక్షన్‌ను మరింత పెంచుతుంది. కాబట్టి పైన పేర్కొన్న అనారోగ్య సమస్యలు ఉన్నవారు దానిమ్మ పండ్లు తినకుండా ఉండాలని సలహా ఇవ్వబడింది. ఈ కథనం వైద్య నిపుణుల సూచనలు మరియు ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న అంశాల ఆధారంగా రూపొందించబడింది. దీనిని 'దిశ' ధృవీకరించలేదు.

# భర్త ఇలా చేస్తే భార్యకు నార్మల్ డెలవరీ ఖాయం..




మాతృత్వం గొప్పతనం మాటల్లో చెప్పలేనిది. అమ్మ, నాన్నలము కాబోతున్నాం అనే ఆ ఫీలింగ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇక తమకు పుట్టబోయే బిడ్డ కోసం ఆ కపుల్స్ ఎన్నో కలలు కంటారు. అంతే కాకుండా తమ భార్య చాలా ఆరోగ్యంగా ఉండి, ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనివ్వాలని ప్రతి భర్త కోరుకుంటాడు. అయితే ఇప్పుడున్న మహిళలు చాలా మంది సీజెరియన్ అంటే భయపడుతున్నారు. ఆ తర్వాత వచ్చే గర్భాశయ ప్రాబ్లమ్స్, ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సీ సెక్షన్‌కు నో చెబుతున్నారు. నార్మల్ డెలవరీ కోసం చాలా ట్రై చేస్తున్నారు. అంతే కాకుండా చెకప్ టైమ్‌లో కూడా డాక్టర్స్‌ను నార్మల్ డెలవరీ టిప్స్ చెప్పని అడుగుతుంటారు. ఎలాంటి టిప్స్ పాటిస్తే నార్మల్ డెలవరీ అవుద్దీ? ఎన్నో నెల నుంచి నార్మల్ డెలవరీ కోసం చిట్కాలు పాటించాలి. ఎలాంటి ఫుడ్ తీసుకోవాలి. ఇలా చాలా రకాలుగా వారికి వారే ప్రశ్నలు వేసుకుంటారు. అయితే తన భార్యకు నార్మల్ డెలవరీ కావాలంటే భర్త పక్కన ఉండి తప్పకుండా ఇలాంటి టిప్స్ ఫాలో కావాలి అంట. అవి ఏంటో ఇప్పుడు చూద్దాం. భర్త తన పేరెంట్స్ ఉన్నారుగా అని లైట్ తీసుకోకుండా తన భార్యకు ఎప్పుడూ దగ్గరిగా ఉండాలంట. ప్రతి విషయాన్ని ఆమెతో షేర్ చేసుకుంటూ.. తనను హాప్పీగా ఉంచాలి. చాలా మంది ప్రెగ్నెంట్‌గా ఉన్నప్పుడు అనారోగ్య సమస్యల బారిన పడుతుంటారు. కొందరికి ఫుడ్ తినాలనిపించదు. కాళ్ల వాపులు లాంటి సమస్యలు ఎదురవుతాయి. అయితే ఆ సమయంలో భర్త పక్కనే ఉండి మసాజ్ చేయడం, ఇష్టమైన ఫుడ్ వండిపెట్టడం. సమయానికి మంచి మంచి ఫ్రూట్స్ అందించడం లాంటిది చేయాలంట. గర్భంతో ఉన్న సమయంలో ఆ మహిళ ఎక్కువగా ఇంట్లోనే గడుపుతుంది. దీంతో అది ఆమెకు ఇబ్బందికర వాతావరణాన్ని సృష్టించవచ్చు. అందువలన ఏదైనా మంచి ప్రదేశానికి తీసుకెళ్లడం చేయాలి. పచ్చటి గాలి, ప్రకృతి లాంటి దగ్గరకు తీసుకెళ్లడం ద్వారా ఆమె మైండ్ రిలీఫ్ అవుద్ది. అలాగే మీరు మీ బిడ్డతో మాట్లాడటం, బేబీ బంప్‌పై చేయి పెట్టి తన కదలికలు గమనిస్తూ ఉండటం కూడా చేయాలంట. దీని ద్వారా బాండింగ్ పెరుగుతుంది.

# గోళ్లకు కూడా మసాజ్ అవసరమే..



ఈమధ్య కాలంలో గోళ్లు పెంచడం ఫ్యాషన్ గా మారిపోయింది. ఒకప్పుడు అమ్మాయిలు మాత్రమే గోళ్లు పెంచే వారు. వాటికి నెయిల్ పాలిష్, ప్రత్యేక రంగులతో అలంకరించే వారు. కానీ ఇప్పుడు పురుషులు కూడా స్త్రీలకు సమానంగా గోళ్లు పెంచుతున్నారు. అయితే గోళ్లకు కూడా మసాజ్ చేయడం అవసరం అంటున్నారు వైద్య నిపుణులు. గోళ్లు పెంచే క్రమంలో కొన్ని పనులకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. పైగా గోళ్లు పెరిగేందుకు కొన్ని ప్రత్యేకమైన లేపనాలు కూడా వాడాలని సూచిస్తున్నారు. చేతికి ఉన్న గోళ్లు పెరగాలంటే వాటిని ఎక్కువగా నీటిలో తడవనీయకూడదు. ఎప్పటికప్పుడు చేతిని పొడిగా ఉంచేకోవాలి. గోళ్లలో తేమ లేకుండా, మట్టి లేకుండా శుభ్రపరుచుకోవాలి. క్రమంగా ఒక షేప్ లో కత్తిరిస్తూ ఉండటం వల్ల సరిగా పెరుగుతాయి. అలాగే గోళ్లు పెరగేందుకు మాయిశ్చరైజర్ లాంటి లోషన్లు ప్రతి రోజు పూస్తూ ఉండాలని చెబుతున్నారు డాక్టర్లు. అప్పుడే అవి మృదువుగా, బలంగా పెరుతాయని సూచిస్తున్నారు. అలాగే బాగా గోళ్లను పెంచిన వారు బిగుతుగా ఉన్న డబ్బాల మూతలు తీయడానికి గోళ్లను ఉపయోగించకూడదు. ఇలా చేయడం వల్ల ఒత్తిడికి గురై గోళ్లు విరిగిపోయే ప్రమాదం ఉంది. లేదా పూర్తిగా గోరు ఊడిపోయి తీవ్రమైన రక్తస్రావం జరిగి ఇబ్బందులు ఎదుర్కొంటారు. వాటిని పెంచేటప్పుడు నిర్వహణ కూడా ప్రధానం అని చెబుతున్నారు.

# వీరికి సంజీవని ఈ పండు..



రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా నియంత్రించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. వాటిలో ఒకటి పండ్లు తినడం. కొన్ని పండ్లను తీసుకోవడం వల్ల సహజంగా మీ శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాంటి వాటిలో అవకాడో ఒకటి. దీనిని బటర్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. ఈ పండు మన శరీరానికి చాలా పోషకాలను అందిస్తుంది. అవకాడోలో కూరగాయల మాదిరిగానే ఆరోగ్యకరమైన పదార్థాలు ఉంటాయి. ఇందులో కొవ్వు అధికంగా ఉన్నప్పటికీ, ఇది మీ శరీరాన్ని అదనపు కొవ్వు నుండి రక్షిస్తుంది. మీ శరీరం ఫోలిక్ యాసిడ్ వంటి విటమిన్లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. కాబట్టి మీరు ఈ పండును పచ్చిగా తినవచ్చు. అవకాడో మీ శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడానికి సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతుంది. అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల స్ట్రోక్ లేదా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. అవకాడోలో ఉండే కొవ్వు ఆమ్లాలు, లైపేస్ ఎంజైమ్ శరీరంలోని కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. అవకాడోలో విటమిన్ బి, విటమిన్ కె, విటమిన్ ఇ, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. అవకాడోలో ఉండే పొటాషియం మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మీ రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అవకాడోలో ఉండే ఫైబర్ మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

# బుజ్జాయి కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే..



మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో కన్ను ఒకటి. చూపు లేని లోకం అంధకారం అని పెద్దలు అందుకే అంటారు. కాబట్టి కంటి సంరక్షణ చాలా ముఖ్యం. ముఖ్యంగా నేటి డిజిటల్ యుగంలో పిల్లలు చిన్నప్పటి నుంచే ఫోన్ స్క్రీన్‌కు అలవాటు పడుతున్నారు. దీంతో పిల్లల కళ్ళు బాల్యం దశలోనే ప్రమాదంలో పడుతున్నాయి. కాబట్టి చిన్న వయసు నుంచే పిల్లల కళ్లకు తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే వయసు పెరిగే కొద్దీ సమస్యలు మరింత తీవ్రతరం అవుతాయి. మీ కంటిపాప చూపును జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం ఆయుర్వేదాన్ని ఆశ్రయించవచ్చు. మంచి కంటి చూపుకు, కంటి సంరక్షణకు ఆయుర్వేద నివారణలు ఎంతో ఉపయోగపడతాయి. తర్పన్ అనేది ఒక రకమైన ఆయుర్వేద చికిత్స. ఇది కళ్ళను తేమగా ఉంచడానికి, దృష్టిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది కంటి దురదను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. దీనిని ఎలా వినియోగించాలంటే.. నెయ్యిని కళ్లపై నెమ్మదిగా రాసి, ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కళ్లను కడగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల కళ్లకు చాలా మంచిది. కళ్లలోకి చేరే రకరకాల దుమ్ము, కాలుష్య కారకాలను తొలగించి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే అధిక వేడి, చల్లటి నెయ్యిన కళ్లకు ఎప్పుడూ పూయకూడదు. అలాగే కళ్లపై ప్రత్యక్ష సూర్యకాంతి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల కళ్లలోకి యువి కిరణాలు నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సూర్యుడి నుండి కళ్ళను రక్షించడం కూడా అవసరమే. నేటి యుగంలో పిల్లల ముందు టీవీ, ల్యాప్‌టాప్, మొబైల్ స్క్రీన్‌లు కనిపిస్తున్నాయి. వాటిని నివారించలేం. అయితే పిల్లలను స్క్రీన్‌కు దూరం ఉంచడం మీ చేతుల్లో పనే. ఇది మీ పాపాయి కళ్లను కొంత వరకు కాపాడుతుంది. ఆయుర్వేదం ప్రకారం సోంపు గింజలు తినడం కళ్ళకు ఎంతో మేలు జరుగుతుంది. సోంపు గింజలు నోటి దుర్వాసనను తొలగించడంలో కూడా ఉపయోగపడతాయి.

# జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారా?



ఏడాది పొడవునా మార్కెట్‌లో లభించే పండ్లలో ఖర్జూరం ఒకటి. వివిధ రకాల ఖర్జూరాలు మార్కెట్లో లభిస్తుంటాయి. అన్ని రకాల ఖర్జూరాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే వీటిని 'సూపర్ ఫుడ్' అని కూడా పిలుస్తారు. ప్రతిరోజూ ఖర్జూరం తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. రోజూ ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం.. ఖర్జూరంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, కాపర్, మాంగనీస్, విటమిన్ బి6, కె అధికంగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఖర్జూరంలో పోషక విలువలు చాలా ఎక్కువ. ఖర్జూరం తినడం వల్ల ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి చక్కెరలు శరీరంలోకి ప్రవేశిస్తాయి. శరీరానికి వెంటనే శక్తి అందుతుంది. అందుకే ఉపవాసం తర్వాత ఖర్జూరం తినడం మంచిది. ఖర్జూరం పొట్టకు చాలా మంచిది. ఖర్జూరాలు జీర్ణక్రియలో సహాయపడతాయి. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. పీచు పుష్కలంగా ఉండటం వల్ల మలబద్ధకం నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఖర్జూరం గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఖర్జూరాలు హృదయనాళ వ్యవస్థకు చాలా మేలు చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే శక్తి కూడా ఖర్జూరాలకు అధికంగా ఉంటుంది. ఖర్జూరంలో చక్కెర ఉన్నప్పటికీ ఇవి రక్తంలో చక్కెరను పెంచవు. అయినప్పటికీ డయాబెటిస్ పేషెంట్లు వీటిని తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ఖర్జూరాలు మెదడు ఆరోగ్యాన్ని పెంచడానికి, మెదడు పనితీరును పెంచడంలో సహాయపడతాయి.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం



అల్లూరి సీతారామరాజు: మండలంలోని గురుకులం బాలికల కళాశాల, బాలికల పాఠశాల, కేజీబీవీ పాఠశాలలను అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం అకస్మికంగా తనిఖీ చేశారు. గురుకులం బాలికల పాఠశాలలోని తరగతి గదులు, స్టాక్‌రూమ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మత్స్యలింగం విద్యార్థినులతో మాట్లాడారు. ప్రతీ రోజు మెనూ ప్రకారంగా భోజనాలు పెడుతున్నారా లేదా అని విద్యార్థినులకు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారంగా నాణ్యమైన భోజనాలు వండి వడ్డించాలని, కాచిచల్లార్చిన నీటిని అందించాలని వసతి గృహం నిర్వహాకులకు సూచించారు. విద్యార్థులకు వండి వడ్డిస్తున్న భోజనాలను రుచి చూసారు. గురుకులం పాఠశాల ప్రహారి శిధిలమైన విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి విద్యార్థులు, సిబ్బంది తీసుకురావడంతో పాడేరు ఐటిడీఏ పీఓ తిరుమణి శ్రీపూజతో ఫోన్‌లో మాట్లాడి బాలికల వసతి గృహంలో ప్రహరీ లేక సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు తెలియజేయగా, త్వరలోనే ప్రహరీ నిర్మిస్తామని హామి ఇచ్చారన్నారు. కళాశాల, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల్లో త్వరితగతిన దర్యాప్తు చేయాలి




అల్లూరి సీతారామరాజు: పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలని పాడేరు సబ్ డివిజనల్ పోలీసు అధికారి(డిఎస్పీ)షహబాజ్ అహ్మద్ ఆదేశించారు. మండల కేంద్రంలో గల పోలీస స్టేషన్, సర్కిల్ పోలీస్ కార్యాలయాన్ని, వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన సందర్శించారు. పోలీస్ స్టేషన్లలో వివిధ విభాగాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్‌లో నమోదైన వివిధ కేసులను దర్యాప్తు పురోగతిపై ఆయన ఆరా తీసి పెండింగ్‌లో ఉన్న కేసులు దర్యాప్తు పూర్తి చేయాలని తెలిపారు. స్టేషన్లలో రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. స్టేషన్ ఇన్‌చార్జ్, పోలీస్ సిబ్బందితో విస్తృతంగా చర్చించి ప్రజలకు వెంటనే న్యాయం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. పోలీస్ సిబ్బంది పనితీరును మరింత మెరుగుపర్చడానికి అవసరమైన మార్గదర్శకాలను తెలియజేశారు. సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ షణ్ముఖరావు, స్టేషన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లు లేని వారితో దరఖాస్తు చేయించండి



అల్లూరి సీతారామరాజ్: ఇల్లు లేని వారిని గుర్తించి వారితో దరఖాస్తు చేయించాలని హౌసింగ్ పీడీ బాబునాయక్‌ను స్థానిక ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆదేశించారు. ఆయన ఎమ్మెల్యేన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజనలో మంజూరైన గృహాలు పరిస్థితిని ఎమ్మెల్యే తెలుసుకున్నారు. అరకు నియోజకవర్గానికి పీఎంఏవై పథకంలో సుమారు 33వేల ఇళ్లు మంజూరైనట్లు పీడీ వివరించారు. ఆయన వెంట హౌసింగ్ డీఈఈ రాజుబాబు ఉన్నారు.

# సింహగిరిపై శ్రీనృసింహ దీక్షల వైభవం



విశాఖపట్నం: సింహగిరిపై 32 రోజుల శ్రీ నృసింహ దీక్షలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 8 గంటల నుంచి దేవస్థానం అర్చకులు శాస్త్రోక్తంగా మాలధారణ చేశారు. ఆలయ రాజగోపురం పక్కన మాడవీధిలో ప్రత్యేకంగా వేదిక ఏర్పాటుచేసి శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ప్రతిమను ఉంచారు. దేవస్థానం ఏఈవో తిరుమలేశ్వరరావు, సూపరింటెండెంట్ మూర్తి, అర్చకులు ఆలయంలో నుంచి తులసి మాలలను ఊరేగింపుగా తీసుకొచ్చి స్వామిచెంతన ఉంచి విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనం నిర్వహించారు. స్వామివారి అష్టోత్తర శతనామావళిని దీక్షాధారులందరిచేత పఠింపజేశారు. అనంతరం మాలధారణ చేశారు. తులసి మాల, ప్రతిమ ఉచితంగా అందజేయడంతోపాటు స్వామివారి అంతరాలయ దర్శనాన్ని కల్పించారు. దీక్ష తీసుకున్నవారిలో సింహాచలం ప్రాంతానికి చెందిన శ్రీ చందన పెరుమాళ్ పీఠం, సింహాద్రిమఠం, శ్రీనృసింహ పెరుమాళ్ పీఠంకి చెందిన భక్తులు ఉన్నారు. దేవస్థానం ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు, అర్చకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా ఈనెల నుంచి 41 రోజుల శ్రీ నృసింహ దీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. రెండు దీక్షల విరమణ కార్యక్రమం ఉంటుందని అధికారులు తెలిపారు.

# నీటి భద్రతతోనే దేశ భవిష్యత్తు



కడప: నీటి భద్రతతోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని ఇందుకు జిల్లాలో సమర్థ వంతమైన నీటి భద్రత, సంరక్షణ, నిర్వహణకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. ఢిల్లీ లో ఐఐటి ఢిల్లీ, నీతి ఆయోగ్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఇండియా వాటర్ ఇంపాక్ట్ సమ్మిట్ లో జిల్లా రివర్ మేనేజ్‌మెంట్ ప్లాన్ ఫ్రేమ్‌వర్క్ కింద జిల్లా స్థాయి నీటి నిర్వహణపై ప్యానలిస్ట్‌గా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సదస్సులో మాట్లాడుతూ జిల్లాలో దీర్ఘకాలిక నీటి భద్రత కోసం నాలుగు పద్ధతులను వివరించారు. వర్షపు నీటిని సంరక్షించడం, నదుల ప్రవాహ నిర్వహణను మెరుగుపరచడం, భూగర్భజలాల నీటి మట్టాన్ని పెంచడం, ప్రణాళిక బద్ధంగా జలాశయాల నీటి నిర్వహణ, సమర్థవంతమైన నదీ పరీవాహక నిర్వహణ కోసం పంటలు పర్యావరణ వ్యవస్థ లకు తేమ నిలుపుదల శాతాన్ని పెంచడం వంటి అంశాలపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో నీటిపారుదల, తాగునీరు, ఆరోగ్యం మరియు పర్యావరణ నిర్వహణలోని అంతరాల నిర్మూలన, వికేంద్రీకృత మురుగునీటి శు ద్ధి వ్యవస్థ, చిత్తడి నేలల పునరుద్ధరణ, చెక్?డ్యామ్‌లు, బిందు సేద్యం మరియు ఖచ్చితమైన వ్యవసాయ పద్ధతులు మరియు భూగర్భ జలాల పునరుద్ధరణ వంటి అంశాల అమలు, వ్యవసాయం లో సమర్థవంతమైన నీటి వినియోగం వంటి కేంద్రీకత మార్గాల ద్వారా పరిష్కరించ వచ్చునని వివరించారు. నీటిపారుదల, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, అడవులు మరియు పట్టణ స్థానిక సంస్థలలో శాఖా పరంగా బలోపేతం చేయడం, సమర్థవంతమైన వినియోగంపై నీటి నిర్వహణ ఆధారపడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇది సాధ్యమవ్వడానికి ఒక డిస్ట్రిక్ట్ వాటర్ గవర్నెన్స్ కమిటీని మరియు డిస్ట్రిక్ట్ పిఎమ్‌యు(ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ యూనిట్)ని ఏర్పాటు చేయాలని ఈ సదస్సులో కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రతిపాదించారు. ఈ ఇంటిగ్రేటెడ్ ఫోర్ వాటర్ విధానం జిల్లాల లో సమర్థ వంతంగా అమలు ద్వారా సంపూర్ణ, సుస్థిరాభివృద్ధి ఆధారిత నీటి నిర్వహణ కు మార్గదర్శకంగా నిలుస్తుందని వివరించారు.

# విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

**రంపచోడవరం ఐటీడీఏ పీఓ స్మరణ్ రాజ్**



అల్లూరి సీతారామరాజు: ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ అమలు చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మారేడుమిల్లి మండలం కోడూరు బొడ్లంక గ్రామాలు, వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని ధారగడ్డ గుర్తేడు తదిత గ్రామాల్లో పీవో పర్యటించారు. మారేడుమిల్లి మండలం కోడూరు గ్రామంలో పీఎం జన్‌మన్ పథకం ద్వారా మంజూరైన గృహాలను, నీటి కుంటలను పీవో పరిశీలించారు. బొడ్లంక గ్రామంలో పసుపు ప్రోసింగ్ చేసే పరికరం మరమ్మతులు చేయించాలని మహిళా సంఘాలు పీవో దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై పీఓ స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గుర్తేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పీఓ పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. గుర్తేడు, ధారగడ్డ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోజు మెనూ అమలు చేసి విద్యార్థులకు ఎప్పటికప్పుడు తయారుచేసిన ఆహార పదార్థాలు అందించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యా ప్రగతిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. తంగేడు కోట నుండి రోడ్డు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు తయారుచేసి నివేదికల సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాజెక్ట్ అధికారి వెంట ఎంపీడీవో ఎం.బాపన్న దొర, డిప్యూటీ ఇంజనీర్ చైతన్య, దుర్గాప్రసాద్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం వరకు డబుల్ డెక్కర్ బస్సు




విశాఖపట్నం: నగరంలో బీచ్‌రోడ్డుకే పరిమితమైన డబుల్ డక్కర్ ఎలక్ట్రిక్ బస్సు.. ఇక నుంచి పవిత్ర పుణ్యక్షేత్రం సింహాచలంలో కూడా కనువిందు చేయనుంది. ఆ బస్సు సర్వీసును సింహాచలం వరకు పొడిగించారు. బస్సు సింహాచలం చేరుకుంది. శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకునేందుకు నగరంలో నుంచి సింహాచలం వచ్చే భక్తులకు, పర్యాటకులకు ఈ బస్సు కొత్త అనుభూతిని కలిగించనుంది. రోజుకి మూడు ట్రిప్పులు సింహాచలం వరకు బస్సు తిరుగుతుందని పర్యాటక సిబ్బంది తెలిపారు. కాగా టైమింగ్స్ మాత్రం ఇంకా ప్రకటించలేదు. అలాగే సింహగిరి ఘాట్‌రోడ్డులో బస్సు వెళ్లేందుకు అనుకూలంగా లేకపోవడంతో కేవలం కొండదిగువ వరకు మాత్రమే వెళ్తుంది.

# ప్రభుత్వ భూదాహాన్ని అడ్డుకుంటాం..

**మిట్టల్ స్టీల్ కోసం పచ్చని తోటల సేకరణ తగదు**
**టౌన్‌షిప్ కోసం భూములిచ్చేది లేదు**
**అఖిలపక్ష నేతల ఆధ్వర్యంలో స్పష్టం చేసిన రైతులు**
**అండగా ఉంటామని వైఎస్సార్‌సీపీ, సీపీఎం నాయకుల భరోసా**



అనకాపల్లి: తరతరాలుగా పేద రైతు కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్న పచ్చని కొబ్బరి, మామిడి, జీడి తోటలను మిట్టల్ స్టీల్ ప్లాంట్ కోసం సేకరించడం తగదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు అన్నారు. ప్రభుత్వ భూదాహాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. మండలంలో ఏర్పాటు చేయనున్న ఆర్సిలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా ప్లాంట్ కోసం ప్రభుత్వం సేకరించ తలపెట్టిన రెండో విడత భూములను స్థానిక రైతులతో కలసి అఖిల పక్ష నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వీసం మాట్లాడుతూ నెల్లిపూడిలో టౌన్‌షిప్ ఏర్పాటుకు 400 ఎకరాలు కేటాయించాలని కంపెనీ యాజమాన్యం ప్రభుత్వానికి దరఖాస్తు చేయడంతో ఏపీఐఐసీ అధికారులు భూసేకరణకు చర్యలు చేపట్టారన్నారు. నెల్లిపూడిలో సర్వే చేసి భూములు గుర్తించారన్నారు. ఈ భూముల్లో ఏటా ఫలసాయం అందిస్తున్న మామిడి, జీడి, కొబ్బరి తోటలు ఉన్నాయన్నారు. ఏటా లక్షలాది రూపాయల ఆదాయం వస్తుండడంతో రైతులు ఈ భూములపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. స్టీల్ ప్లాంట్ కోసం ఇప్పటికే మండలంలో డీఎల్‌పురం, వేంపాడు, చందనాడ, రాజయ్యపేట, అమలాపురం గ్రామాల పరిధిలో 2,020 ఎకరాలు కేటాయించారన్నారు. టౌన్‌షిప్ కోసం మరో 400 ఎకరాలు కేటాయించేందుకు చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నించడం దారుణమన్నారు. జీవనాధారమైన భూములు ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా లేరన్నారు. తమకు అండగా నిలవాలని భూ యజమానులంతా తమను కోరడంతో ఈ భూముల పరిశీలనకు వచ్చామన్నారు. ప్రభుత్వం ఇచ్చే నష్ట పరిహారం రైతులకు ఏ మూలకు చాలదన్నారు. ఇప్పటికే ఏపీఐఐసీకి భూములు, నివాస ప్రాంతాలు త్యాగం చేసిన రైతులంతా రోడ్డున పడ్డారన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నష్ట పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ చెల్లించలేదన్నారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తామంటే ఒప్పుకునేది లేదని హెచ్చరించారు. రైతులను ఒప్పించి భూసేకరణ చేయాలన్నారు. లేదంటే ఎటువంటి పోరాటానికైనా వైఎస్సార్‌సీపీ, సీపీఎం నాయకులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గ్రీవెన్స్ వింగ్ జిల్లా అధ్యక్షుడు సూరాకాసుల గోవిందు, సీపీఎం మండల కన్వీనర్ ఎం.రాజేష్, రైతులు శ్రీనురాజు, సుబ్బరాజు, కురందాసు నాని, రమేష్‌రాజు జోగిరాజు, అప్పలరాజు, పేర్రాజు, బి.తాతారావు, సాగర్, కన్నంరాజు, కె.రమణ, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పంచాయతీల ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ

**- ఇంటి పన్నుల వసూలులో రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానం**
**- జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్**



అల్లూరి సీతారామరాజు: పంచాయతీల విభజన, కొత్త పంచాయతీల ఏర్పాటుకు సంబంధించి దరఖాస్తులను సంబంధిత ప్రాంతాల నుంచి స్వీకరిస్తున్నామని జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్ వెల్లడించారు. ఆయన కొయ్యూరులో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. గ్రామాలు, జనాభా, విస్తీర్ణం ఆధారంగా కొత్త పంచాయతీలకు అవకాశం ఉంటుందన్నారు. తమకు అందిన వినతులను కలెక్టర్ ద్వారా పంచాయతీ రాజ్ కమిషనర్‌కు పంపిస్తామని తెలిపారు. పంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వీలుగా గ్రామాల్లో సేవా పన్ను వసూలు చేస్తున్నామన్నారు. ఇంటి పన్ను వసూలులో రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. మొత్తం రూ.13.56 కోట్లు వసూలు కావలసి ఉండగా రూ.3.71 కోట్లు (27.2శాతం) వసూలు చేసినట్టు చెప్పారు. ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజలను చెత్త తరలింపునకు సంబంధించి సమాచారం ఇస్తున్నారన్నారు. చెల్లింపులు డిజిటల్ కావడంతో అంతా పారదర్శకంగా ఉందన్నారు. పర్యావరణ హితంగా పంచాయతీలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వీటికి కలెక్టర్ రూ.10 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు అదనపు నిధులు ఇస్తారన్నారు. చెత్త తరలించేందుకు వీలుగా జిల్లాకు 400 వాహనాలు త్వరలో వస్తాయన్నారు. పంచాయతీల్లో వనరులను గుర్తించి ఆదాయం తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతీ వెయ్యి గృహాలకు ఒక గ్రీన్ అంబాసిడార్‌గా ఉన్న మహిళలు చెత్తను తరలిస్తారని తెలిపారు.

# టాటా ప్లాంట్లలో ఇంటెల్ చిప్‌ల తయారీ

## రెండు సంస్థల మధ్య ఒప్పందం




న్యూఢిల్లీ: అమెరికాకు చెందిన ఇంటెల్ భారత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సెమీకండక్టర్లు (చిప్‌లు) తయారీ, అసెంబ్లింగ్ కోసం టాటా గ్రూప్‌తో చేతులు కలిపింది. ఈ విషయాన్ని టాటా గ్రూప్ ప్రకటించింది. "స్థానిక మార్కెట్ల కోసం ఇంటెల్ ఉత్పత్తుల తయారీ, ప్యాకేజింగ్‌ను త్వరలో ప్రారంభం కానున్న టాటా ఎలక్ట్రానిక్స్ ఫ్యాబ్, అండ్ ఓఎస్ఏటీ కేంద్రాల్లో నిర్వహించేందుకు, అత్యాధునిక ప్యాకేజింగ్‌పై సహకారాన్ని కూడా ఇంటెల్-టాటా పరిశీలించనున్నాయి"అని టాటాగ్రూప్ తన ప్రకటనలో పేర్కొంది. అలాగే, కన్స్యూమర్, ఎంటర్‌ప్రైజ్ మార్కెట్ కోసం ఉద్దేశించిన ఏఐ పీసీ పరిష్కారాల విస్తరణకు ఉన్న అవకాశాలను సైతం పరిశీలించనున్నట్టు తెలిపింది. టాటా గ్రూప్ రూ.1.18 లక్షల కోట్ల పెట్టుబడులతో గుజరాత్‌లోని దొలెరాలో చిప్ తయారీ యూనిట్‌ను, అలాగే అసోంలో ప్యాకేజింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుండడం తెలిసిందే. ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న కంప్యూటర్ మార్కెట్, కృత్రిమ మేధ సాంకేతికతను వేగంగా అందిపుచ్చుకుంటున్న భారత మార్కెట్‌లో వేగంగా విస్తరించేందుకు టాటా గ్రూప్‌తో భాగస్వామ్యం వీలు కల్పిస్తుందని భావిస్తున్నట్టు ఇంటెల్ కార్పొరేషన్ సీఈవో లిప్ బు టన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# బీఎండబ్ల్యూ కార్లు ప్రియం!



జైసల్మేర్: జర్మనీ లగ్జరీ కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ.. వాహన ధరలను మరోసారి పెంచడానికి సిద్ధమవుతున్నది. యూరో తో పోలిస్తే రూపాయి విలువ భారీగా పతనమవడంతో వచ్చే నెలలో ధరలు పెంచకతప్పదని కంపెనీ ప్రెసిడెంట్, సీఈవో హర్దీప్ సింగ్ బ్రార్ తెలిపారు. ఇప్పటికే అమలులోకి వచ్చేలా వాహన ధరలను మూడు శాతం వరకు పెంచిన విషయం తెలిసిందే. ప్రస్తుతం సంస్థ రూ.45.3 లక్షలు మొదలుకొని రూ.2.54 కోట్ల లోపు ధర కలిగిన పలు మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్నది. ఈ ఏడాది యూరోతో పోలిస్తే రూపాయి విలువ 93 నుంచి 95 స్థాయిలో ఉంటుందని అంచనావేసినప్పటికీ ప్రస్తుతం 103-105 స్థాయికి పడిపోయిందని, దీంతో ధరలు పెంచకతప్పదని ఆయన చెప్పారు.

# ఉన్నదొకటి.. చెబుతున్నది ఇంకొకటి: ఐఐఎఫ్ఎల్ రిపోర్ట్




భారతదేశంలో రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ వంటి టెలికాం కంపెనీలు ఎప్పటికప్పుడు కొత్త కస్టమర్లను ఆకర్షిస్తూ ముందుకు సాగుతున్నాయి. వీఐ (వొడాఫోన్ ఐడియా), బీఎస్ఎన్ఎల్ కంపెనీలు తమదైన రీతిలో యూజర్లను ఆకట్టుకుంటున్నాయి. కాగా వీఐ యూజర్లలో ప్రతి ఐదు మందిలో ఒకరు కూడా యాక్టివ్‌గా లేరని ఐఐఎఫ్ఎల్ తన నివేదికలో వెల్లడించింది. ఐఐఎఫ్ఎల్ తన నివేదికలో.. పేర్కొన్న విషయాలు, కంపెనీ చెబుతున్న విషయాలు చూస్తుంటే చాలా వ్యత్యాసం ఉంది. ఎలా అంటే.. వీఐ చెబుతున్న యూజర్లు 197.2 మిలియన్స్. కానీ నిజంగా యాక్టివ్‌గా ఉన్న యూజర్లు 154.7 మిలియన్స్ మాత్రమే. దీన్నిబట్టి చూస్తే.. కంపెనీ చెబుతున్న రిపోర్ట్ వేరు, వాస్తవంగా నెట్‌వర్క్‌లో ఉన్న యూజర్లు వేరు, అని స్పష్టంగా అర్థమవుతోంది. ఇందులో కూడా 2జీ నెంబర్ యూజర్లను తీసేస్తే.. 4జీ ఉపయోగిస్తున్న యూజర్ల సంఖ్య మరింత తగ్గిపోతుంది. యావరేజ్ రెవెన్యూ ఫర్ యూజర్ (ఏఆర్‌పీయూ) విషయానికి వస్తే.. కాగితంపై, 2 క్యూ26లో వీఐ ఏఆర్‌పీయూ రూ.167. ఇది ఎయిర్‌టెల్ (రూ. 256), జియో (రూ. 211.4) కంటే తక్కువ. కానీ నిజంగా వీఐ రీఛార్జ్ ప్లాన్ 209 రూపాయలు. అంతే కాకుండా వీఐ యాక్టివ్ సబ్‌స్క్రైబర్లు కూడా నెలకు 746 నిముషాలు మాట్లాడినట్లు, ఇది ఎయిర్‌టెల్ (1071 నిముషాలు), జియో (1105 నిముషాలు)లతో పోలిస్తే చాలా తక్కువ. సబ్‌స్క్రైబర్‌ల సంఖ్యను కూడా వొడాఫోన్ ఐడియా 20.83 లక్షలు కోల్పోయిందని ట్రాయ్ వెల్లడించింది. ఈ సమయంలో రిలయన్స్ జియో 2.7 మిలియన్ల 4+/5+వినియోగదారులను పొందగా.. భారతీ ఎయిర్‌టెల్ 2 మిలియన్లను పొందగలిగింది. మొత్తం మీద వీఐ ఉన్నదొకటైతే.. చెబుతున్నది మరొకటని స్పష్టంగా అర్థమవుతోంది.

# టెస్టింగ్ కోసం మిరాయ్: త్వరలో రానుందా?





టయోటా కిర్లోస్కర్ మోటార్ తన సెకండ్ జనరేషన్ హైడ్రోజన్ ఫ్యూయెల్ సెల్ ఎలక్ట్రిక్ వెహికల్ 'మిరాయ్'ను నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోలార్ ఎనర్జీ కి అప్పగించింది. భారతదేశంలోని వివిధ వాతావరణ పరిస్థితుల్లో ఇదెలా పనిచేస్తుందనే విషయాన్ని పరిశీలించడానికి కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రపంచంలోని మోస్ట్ అడ్వాన్స్ జీరో ఎమిషన్ వాహనాల్లో టయోటా మిరాయ్ ఒకటి. ఈ కారు హైడ్రోజన్ %ఽ% ఆక్సిజన్ మధ్య జరిగిన రసాయన చర్య ద్వారా ఏర్పడిన విద్యుత్తు ద్వారా పనిచేస్తుంది. నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేస్తుంది. ఇది సుమారు 650 కిమీ దూరం ప్రయాణిస్తుందని సమాచారం. ఇదే నిజమైతే.. సాధారణ ఫ్యూయెల్ కార్లు, ఎలక్ట్రిక్ కార్లకు ఇది ప్రత్యామ్నాయమనే చెప్పాలి. కంపెనీ కూడా ఈ లేటెస్ట్ మిరాయ్ కారును.. ఇంధన సామర్థ్యం, పరిధి, డ్రైవింగ్ సామర్థ్యం, భారతదేశ విభిన్న భూభాగాలు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉండేలా తయారు చేసింది. ఈ కారు టెస్టింగ్ పూర్తయిన తరువాత.. అన్నింటా సక్సెస్ సాధిస్తే.. త్వరలోనే రోడ్డుపైకి వస్తుంది. భారతదేశ నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ ఽ కార్బన్-న్యూట్రాలిటీ లక్ష్యాలను బలోపేతం చేస్తూ.. మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మధ్య అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత.. కారును టెస్టింగ్ కోసం అప్పగించడం జరిగింది.

# 1990 దశకం నాటి కథలో..



జయాపజయాలతో సంబంధం లేకుండా తెలుగులో భారీ అవకాశాలతో దూసుకుపోతున్నది మరాఠీ భామ భాగ్యశ్రీ బోర్సే. చూడముచ్చటైన అందం, చక్కటి అభినయంతో ఈ అమ్మడు యువతలో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. ఇటీవలే ఈ సొగసరి 'ఆంధ్రకింగ్ తాలూకా' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించింది. తాజా సమాచారం ప్రకారం భాగ్యశ్రీ బోర్సే తొలిసారి మహిళా ప్రధాన చిత్రంలో నటించనున్నట్లు తెలిసింది. 90దశకం మద్యపాన నిషేధం నాటి రోజుల్లో జరిగే కథ ఇదని, ఇందులో సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాడే ధీరోదాత్తురాలైన యువతిగా భాగ్యశ్రీ బోర్సే పాత్ర ఉంటుందని సమాచారం. స్వప్న సినిమాస్, వేణు ఊడుగుల సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని తెలిసింది. అయితే ఈ వార్తల్లో నిజమెంతుందో తెలియాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.

# వారణాసిలో అయిదు గెటప్స్



గ్లోబ్ ట్రాటర్ వేడుక తర్వాత 'రాజమౌళి వారణాసి' సినిమాపై ప్రేక్షకుల్లో క్రేజ్ అంతకు పదింతలైంది. ఈ సినిమా గురించి మరిన్ని విషయాలు తెలుసుకునేందుకు ఆడియన్స్ ఉత్సాహం చూపిస్తున్నారు. తాజాగా వినిపిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం ఫిల్మ్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. వివరాల్లోకెళ్తే.. ఇందులో మహేశ్ 'రుద్ర'గా, శ్రీరామచంద్రుడిగా కనిపిస్తారని గ్లోబ్ ట్రాటర్ వేడుకలో రాజమౌళి చెప్పారు. రుద్ర గెటప్‌ని రివీల్ చేశారు కూడా. ఇక చూడాల్సింది రాముడి రూపం మాత్రమే అని అంతా అనుకుంటున్న తరుణంలో.. ఇందులో మహేశ్‌బాబు మొత్తం 5 రూపాల్లో కనిపిస్తారట. ఈ గెటప్పులు ఒకదానితో ఒకటి పొంతన లేకుండా ఉంటాయట. ఆ మిగిలిన మూడు గెటప్పులు ఏమై ఉంటాయి? అనే చర్చ ఇప్పుడు ఫిల్మ్ వర్గాల్లో నడుస్తున్నది. అప్పుడెప్పుడో చిన్నప్పుడు 'కొడుకు దిద్దిన కాపురం' సినిమాలో మహేశ్‌బాబు ద్విపాత్రాభినయం చేశారు. ఇప్పుడు 'రాజమౌళి వారణాసి' సినిమాలో ఏకంగా అయిదు గెటప్పుల్లో కనిపించనున్నారు. ఈ వార్త నిజంగా ఆయన అభిమానులకు శుభవార్తే. ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్, మాధవన్ కీలక పాత్రలు పోషిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సంగీతం: ఎం.ఎం.కీరవాణి, నిర్మాత: కె.ఎల్.నారాయణ, నిర్మాణం: దుర్గా ఆర్ట్స్.

# బ్యాడ్ గర్ల్స్ మూవీ.. చంద్రబోస్ రాసిన ఫుల్ వీడియో సాంగ్




30 రోజుల్లో ప్రేమించడం ఎలా' మూవీ ఫేమ్ మున్నా ధులిపూడి దర్శకత్వం వహిస్తోన్న తాజా చిత్రం 'బ్యాడ్ గాళ్స్.. కానీ చాలా మంచోళ్లు అనేది ట్యాగ్ లైన్. అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీని ప్రశ్విత ఎంటర్‌టైమెంట్, నీలి నీలి ఆకాశం క్రియేషన్స్, ఎన్‌వీఎస్ క్రియేషన్స్ బ్యానర్లపై శశిధర్ నల్లా, ఎమ్మాడి సోమ నర్సయ్య, రామిశెట్టి రాంబాబు, రావుల రమేశ్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి క్రేజీ సాంగ్‌ను రిలీజ్ చేశారు. బ్యాడ్ గర్ల్స్ ఆంథమ్ పేరుతో ఈ వీడియో సాంగ్ విడుదల చేశారు. ఈ పాటకు చంద్రబోస్ లిరిక్స్ అందించగా..వాగ్దేవి ఆలపించారు. ఈ సాంగ్‌ను అనూప్ రూబెన్స్ కంపోజ్ చేశారు. కాగా.. ఈ చిత్రంలో రేణూ దేశాయ్, రోహన్ సూర్య, మొయిన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అమ్మాయిలకు పెళ్లికి ముందు ఉండే స్వేచ్ఛ పెళ్లి తర్వాత ఉండదు. అలాంటి చాలామంది కథల స్ఫూర్తితో ఈ సినిమా తీశానని డైరెక్టర్ మున్నా గతంలో చెప్పారు. అమ్మాయిలను భయంతో కాదు ధైర్యంగా ఓ అమ్మోరులా పెంచాలనదే కాన్సెప్ట్ అని అన్నారు.

# తుది దశ చిత్రీకరణలో పెద్ది



రామ్‌చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న రూరల్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతున్నది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి మైత్రీ మూవీ మేకర్స్ సమర్పిస్తున్నది. ఈ సినిమాకు సంబంధించి తాజా అప్‌డేట్ వెలువడింది. నేటి నుంచి హైదరాబాద్‌లో కొత్త షెడ్యూల్ ప్రారంభమవుతున్నది. ప్రధాన తారాగణం పాల్గొనగా కీలక ఘట్టాలను తెరకెక్కించబోతున్నారు. జనవరి నెలాఖరు వరకు జరిగే ఈ షెడ్యూల్‌తో టాకీ పార్ట్ మొత్తం పూర్తవుతుందని మేకర్స్ తెలిపారు. ఓ వైపు షూటింగ్‌తో పాటు పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాల్ని కూడా సమాంతరంగా నిర్వహిస్తున్నామని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రంలో రామ్‌చరణ్ అన్ని ఆటల్లో ప్రావీణ్యం కలిగిన ఆటకూలీ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించడంతో ఈ సినిమా కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. జాన్వీ కపూర్, శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: ఏ.ఆర్.రెహమాన్, ప్రొడక్షన్ డిజైన్: అవినాష్ కొల్లా, రచన-దర్శకత్వం: బుచ్చిబాబు సానా.

CHAITANYA VAARADHI" Telugu Daily Printed, Published and owned by Bonda Gopinadha Rao, D.No. 3-9, Bharanikam village&post, Paravada Mandalam, Visakhapatnam-531 021. Published at D.No. 3-9, Bharanikam village&post, Paravada Mandalam, Visakhapatnam-531 021.and Printed at Chaitanya Vaaradhi Printers, D.No. 3-9, Bharanikam village&post, Paravada Mandalam, Visakhapatnam-531 021. Editor : Bonda Gopinadharao, D.No. 3-9, Bharanikam village&post, Paravada Mandalam, Visakhapatnam-531 021. Cell : 9848682422, RNI.NO.APTEL\2006\18521, Postal Regd.No. ANK/0017/2015/2017 E-mail: chaitanyavaradhi@gmail.com